RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 182 | శుక్రవారం, 24 జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## యుద్ధం ఆపి శాంతి చర్చలు జరపాలి



సూర్యాపేట,తెలంగాణ సేన న్యూస్: చత్తీస్ ఘడ్ లో ఆపరేషన్ కగార్ ఎన్కౌంటర్ మారణకాండను ఖండిస్తూ, వందలాది మంది ఆదివాసులను కాల్చి చంపడం వెంటనే ఆపాలి,శాంతిని నెలకొల్పాలి,శాంతి చర్చలు జరపాలి అంటూ సూర్యాపేట కొత్త బస్టాండ్ సెంటర్లో ప్రజాస్వామిక వాదులు ,ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య, బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ యాదవ్ ,తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లెడ మాధవ రెడ్డి, పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అవుల నాగరాజు, సి యూ సి కో కన్వీనర్ అబ్దుల్ కరీం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, , సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ , సిపిఐ ఎంఎల్ సీపీ గ్రూప్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## దావోస్ ధమాకా!

- తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇవే భారీ పెట్టుబడులు
- చివరి రోజు దిగ్గజ అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు
- వీటితో రాష్ట్రంలో కొత్తగా 49,500 మందికి కొలువులు
- డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చిన బ్లాక్ స్టోన్, టిల్మాన్ గ్లోబల్స్, ఉర్సా క్లస్టర్స్ సంస్థలు
- ఈ మూడు కంపెనీల పెట్టుబడి రూ.24,500 కోట్లు
- విస్తరణకు విప్రో, ఇన్ఫోసిస్ ఓకే.. 22 వేల ఉద్యోగాలు
- సంగారెడ్డిలో సుహానా ప్రపంచ స్థాయి ఎక్సలెన్స్ సెంటర్
- హైదరాబాద్‌లో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ విస్తరణ
- నాలుగు రోజుల్లో 20 సంస్థలతో సర్కారు ఒప్పందాలు
- నిరుటితో పోలిస్తే నాలుగు రెట్లు అధికంగా పెట్టుబడులు

హైదరాబాద్, జనవరి 23: దావోస్‌లో తెలంగాణ దుమ్మురేపింది! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం సరికొత్త రికార్డులు సృష్టించింది! రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇప్పటి వరకూ ఎన్నడూ లేని విధంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈసారి ఏకంగా రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకుంది. వీటితో కొత్తగా 49,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి! స్విట్జర్లాండ్‌లోని దావోసలో ప్రపంచ ఆర్థిక సదస్సుకు 'తెలంగాణ రైజింగ్' పేరుతో వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇతర ఉన్నతాధికారుల బృందం ఊహించిన దానికంటే ఎక్కువ పెట్టుబడులు సాధించింది. గత ఏడాది తొలిసారిగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అప్పటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లకు మించి పెట్టుబడులకు ఒప్పందాలు జరగడం విశేషం. "దావోస్ పర్యటనలో రూ.1.78 లక్షల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నాం.

## కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు

- కోటి కుటుంబాలకు సన్న బియ్యం
- బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



## అందరి లెక్కా తేలుస్తాం

- రైతు భరోసాకు అర్హం కాని భూములు..
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2లక్షల ఎకరాలు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 76 వేల ఎకరాలు
- ఉమ్మడి నల్లగొండలో 20,277 ఎకరాలు..
- సంగారెడ్డి జిల్లాలో 15,314 ఎకరాలు
- మేడ్చల్‌లో 14,300 ఎకరాలకు కట్..
- గ్రామసభల నేపథ్యంలో సర్వే వాయిదా
- పూర్తయితే.. పెరగనున్న అర్హంకాని భూములు!



## నేటి నుంచి నిరంతర మంచినీటి సరఫరా

- కరీంనగర్ హౌసింగ్‌బోర్డులో పైలట్ ప్రాజెక్టుకు శ్రీకారం
- రూ.18 కోట్లతో రిజర్వాయర్లు, డీఎంఏలు, పైపులైన్ల నిర్మాణాలు
- 3,500 ఇళ్లకు మీటర్ల బిగింపు...
- నీటి వాడకాన్ని బట్టి నల్లా బిల్లులు
- నేడు ప్రారంభించనున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు



కరీంనగర్:

స్మార్ట్‌సిటీ పథకంలో భాగంగా కరీంనగర్‌లో నిరంతర నీటి సరఫరా చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే నగరంలో ప్రతిరోజూ నగరపాలక సంస్థ మంచినీటిని అందిస్తోంది. మరో అడుగు ముందుకేసి ప్రతి రోజూ 24 గంటలపాటు శుద్ధి చేసిన మంచినీటిని ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేసింది. హౌసింగ్ బోర్డుకాలనీలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్‌శాఖ మంత్రి మోహన్‌లాల్ ఖట్టర్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతున్నారు.

## బాలికలకు ఆదరణేదీ...?

- అన్ని రంగాల్లో రాణిస్తున్నా ఆడపిల్ల అంటే చిన్నచూపే..
- చట్టాలు.. అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా తొలగని వివక్ష
- జిల్లాలో గతేడాది 47 పోక్సో కేసులు నమోదు
- షీటీమ్ ద్వారా కౌన్సెలింగ్.. 44 కేసులు నమోదు
- జిల్లాలో వినూత్నంగా 'పోలీస్ అక్క' కార్యక్రమం
- అండగా నిలుస్తున్న ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు
- 100 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలకు ఏర్పాట్లు

నేడు జాతీయ బాలికల దినోత్సవం

అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నా.. ఆడపిల్ల అంటే అందరికీ చిన్నచూపు తొలగని వివక్షగానే కొనసాగుతోంది. సనాతన సంప్రాదాయాలు, కట్టుబాట్ల మధ్య ఆడపిల్లను భారంగా భావిస్తున్న మనస్తత్వాలు బాలికల అభ్యున్నతికి నిరోధకంగానే మారాయి. కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పడావో.. కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పదేండ్లుగా బాలికల కోసం వివిధ కార్యక్రమాలను చేపడుతోంది. మరోవైపు బాలికల శాతం తగ్గిపోతుండడంతో.. బాలికల గౌరవం పెంచడానికి, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర బాలిక శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒక థీమ్‌ను ప్రకటించి ఏటా జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.



## కిడ్నీ మార్పిడి జరిగిందెక్కడ?

- రష్యా, ఉక్రెయిన్ వైద్యులకు దందాతో లింకులు!
- కిడ్నీ రాకెట్ మూలాలపై దృష్టి
- వైద్యుల కోసం 10 బృందాల గాలింపు
- కిడ్నీ మార్పిడికి రూ.50 లక్షల ఒప్పందం
- వెల్లడించిన కమిటీ చీఫ్ డాక్టర్ నాగేందర్
- పోలీసుల అదుపులో ఎనిమిది మంది..!




## ఛత్తీస్ ఘడ్ లో సైన్యాన్ని ఉపసంహరించాలి

- ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ చేతులలో కీలుబొమ్మగా మారిపోయింది
- భారత సైన్యం సొంతప్రజల పైనే బాంబులతో యుద్ధం
- ' ఆపరేషన్ కగార్ ' పేరిట యుద్ధం చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దుర్మార్గమని, తక్షణమే సైన్యాన్ని ఉపసంహరించాలి

కర్నూల్, తెలంగాణ సేన న్యూస్: ఒడిషా గరియాబంద్ లో మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను నిరసిస్తూ ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూల్ లోని పి ఓ డబ్ల్యూ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. వేదిక కన్వీనర్ రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేఖరుల సమావేశంలో వేదిక కార్యవర్గ సభ్యుల తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన



## స్వాతంత్ర్య సమరవీరుల్లో అగ్రగన్యుడు నేతాజీ చంద్రబోస్: కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరవీరుల్లో నేతాజీ చంద్రబోస్ అగ్రగన్యుడని కొనియాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా మరియు భారతదేశ సైన్యాధిపతి వారి సేవలు మరువలేనివాన్నారు. ఈ కార్యక్రమంలో కొనేటి నర్సింహా రావు, తులసి, నాగిరెడ్డి, వీరేశం, గుబ్బల రమణ, రంగనాథ్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, శైలజ, పాటిల్, మురళి, సంతోష్, త్రిమూర్తులు, నాగార్జున, జగదీష్ చక్రి, పరుశురాం, డి రవి, సలోమి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## అందరికీ అందుబాటులో హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్



కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోపేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు,నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వాసుదేవ్



సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా దేవసాని వాసుదేవ్ ను సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారాం, పద్మశాలి మాజీ అధ్యక్షులు గాడి పల్లి శ్రీనివాస్, తలకొక్కుల దుర్గ ప్రసాద్, స్వర్గం రాజేశం, బోల్లిబత్తుల దేవదాస్, తుమ్మ శ్రీనివాస్, గాడి పల్లి విజయ్ కుమార్, సూరం లింగం, వలందాసు సత్యనారాయణ,గాడి పల్లి బలరాం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ , గుండు మల్లేశం, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి లో గురువారం ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బైరం రమేష్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా 6 గ్యారంటీలు అమలు చేస్తుందని అందులో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకొని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అని, ఇది నిరంతర ప్రక్రియ అని, గత బిఆర్ఎస్ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుపేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ మీద ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలు మానుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎమ్మార్వో శ్రావణ్, గ్రామ సెక్రటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దామనమైన మల్లేశం, దావుగారి ధార మల్లేశం,రామారావు దామనమైన నర్సింలు, బైరం సంగీత, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొప్పు రాజు, రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావు గారి కిషన్ యాదవ్, ప్రభాకర్ బైరం కరుణాకర్, తుమ్మ స్వామి, గోపాల్, బైరం రాజు, బైరం మహేష్.,దాసరి రాజు,.కరుణాకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## గణేష్ పల్లి లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి లో గురువారం 128 వ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం మాజీ వైస్ ఎంపీపీ మంద బాలారెడ్డి మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ అందరికీ సుభాష్ చంద్రబోస్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, యువతకు ఆదర్శం సుభాష్ చంద్రబోస్ అని భారతదేశ స్వాతంత్ర సంగ్రామం లో ముఖ్య భూమిక పోషించిన సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేటి యువత సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను చదువుకోవాలని, మరణం లేని నేతగా సుభాష్ చంద్రబోస్ ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న నేత అని గణేష్ పల్లిలో ప్రతి సంవత్సరం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త,అంగడి కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, గణేష్ పల్లి మాజీ ఉపసర్పంచ్ మహేష్,నాయకులు రామరాజు,గోవర్ధన్,నాగరాజు,యాదగిరి,కనకయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా సహించేది లేదు

- అర్హత కలిగినవారందరికీ ఇళ్లు, కార్డులు రావాల్సిందే
- అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదు
- పదేళ్లలో రోడ్ల కోసం బీఆర్ఎస్ ఇచ్చింది రూ.93 కోట్లు
- ఏడాదిలో నేను తెచ్చింది రూ.200 కోట్లు
- ్నచెప్పింది చేస్తా.. చేయగలిగిందే చెప్తా..
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల, జనవరి 23: ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరులో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా తాను సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరైయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులదేనని స్పష్టం చేసారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికీ కూడా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు, గుడిసెలు కన్పిస్తున్నాయని చెప్పారు. వీరిలో కొంత మంది ఇళ్లు లేకపోగా, మరికొంత మందికి రేషన్ కార్డులు లేవని, ఇంకొంత మందికి ఇళ్లూ, రేషన్ కార్డులు రెండూ కూడా లేవని తెలిపారు. ప్రస్తుతం అలాంటి వారందరి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ రేషన్ కార్డును కూడా అందించాలన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం తీసుకోవడానికి మాత్రమే కాకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో లబ్ది పొందడానికి ప్రాతిపదికగా ఉంటోందని గుర్తు చేసారు. ఈ కారణంగానే అర్హత కలిగిన పేద కుటుంబాలకు రేషన్ కార్డు రాకపోతే వారు అన్ని విధాలుగా నష్టపోయే అవకాశం ఉంటుందని వివరించారు. అందుకే అర్హత కలిగిన పేదల్లో ఏ ఒక్కరికి కార్డు రాకపోయినా తాను సహించనని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు గ్రామ సభలలో ముందుండి అర్హత కలిగిన వారందరి పేర్లు జాబితాలలో రాయించాలని సూచించారు. రాజకీయ కారణాలు, వ్యక్తిగత విబేధాల కారణంగా అర్హత కలిగిన పేదలకు అన్యాయం చేయకూడదని హితవు చెప్పారు. రాజకీయ విబేధాలు ఉంటే వాటిని ఎన్నికల సమయంలో చూసుకోవాలే తప్ప సంక్షేమానికి ముడి పెట్టకూడదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి ఓటు వేస్తేనే ఏ పథకమైనా ఇస్తామని ప్రజలను బెదిరించారని, కేవలం రాజకీయ కారణాలతో ఎంతో మంది అర్హులకు అన్యాయం చేసారని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వంలో అలాంటి వివక్ష ఉండదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇప్పటి వరకూ రేషన్ కార్డులు, ఇళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు సరికాదని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నుంచే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైయిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. పదేళ్ల టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు ఇచ్చింది రూ.93 కోట్లు కాగా, ఏడాది కాలంలోనే తాను తీసుకొచ్చింది రూ.200 కోట్లు అని ప్రస్తావించారు. జడ్చర్లకు రావాల్సిన రూ.30 కోట్ల ముడా నిధులను తమ కమీషన్ల కోసం మహబూబ్ నగర్ కు మళ్లించి, జడ్చర్లకు తీరని ద్రోహం చేసిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికీ, బీఆర్ఎస్ నేతలకూ అభివృద్ధి సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం మంజూరైన ముడా నిధులలో గతంలో లక్ష్మారెడ్డి కారణంగా నష్టపోయిన గ్రామాలకు ప్రాధాన్యతనిస్తున్నామని వివరించారు. జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ చెరువు కట్టను నీటిపారుదల శాఖ నిధులతో మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తామని హామీ ఇచ్చారు. తమకు ఏం కావాలో ప్రజలు అడిగితే అది తాను చేయగలనోలేదో చెబుతానని, చేస్తానని మాట ఇస్తే ఖచ్చితంగా చేసి తీరుతానని చెప్పారు. తాను చేయలేని పనులు చేస్తానంటూ బూటకపు హామీలు ఇవ్వనని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. గురువారం ఆయన జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్, మల్లెబోయినపల్లి, జడ్చర్ల మున్సిపాలిటీలోని నిమ్మబావిగడ్డ తదితర ప్రాంతాల్లో జరిగిన గ్రామ, వార్డు సభలలో పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయములో ఘనముగా నేతాజీ జయంతి

- గౌరవ అతిథిగా హాజరైన ఏ.ఎమ్.ఓ చంద్రశేఖర్ ఆజాద్
- విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్



మహబుబాబాద్, 23 జనవరి, 2025, (తెలంగాణ సేన ప్రతినిధి): మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని గురువారం కేంద్రీయ విద్యాలయం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పరిక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సమరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి, చూపిన పోరాట పటిమ ఉన్నతమైనదని అన్నారు. జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపల్ అధ్యక్షతన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల యందు నేతాజీ చిత్రపటానికి పూలమాలను సమర్పించి, జ్యోతి ప్రజ్వలనతో పరాక్రమ్ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల పోరాటపటిమను విద్యార్థులకు పరిచయము చేయుటకై లఘు చిత్రాన్ని ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించినారు. అనంతరము పరీక్ష పై చర్చ లో భాగముగా విద్యార్థులు నిరంతరము పాఠ్యపుస్తకాలను చదవడం, పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా, గతంలోని పరీక్షా పత్రాలను సాధన చేయడం ద్వారా, పరీక్షా ఒత్తిడిని విద్యార్థులు సులభంగా అధిగమించవచ్చునని గౌరవ అతిథి చంద్రశేఖర్ ఆజాద్ ఏ. ఎం. ఓ. మహబూబాబాద్ జిల్లా గారు విద్యార్థులను ఉద్దేశించి తన ప్రసంగంలో తెలిపినారు. వివిధ పాఠశాలలు మరియు కళాశాల నుండి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించినారు.పోటీలో ప్రథమ స్థానంలో మహమ్మద్ తౌసిఫ్, కేంద్రీయ విద్యాలయము, మహబూబాబాద్., ద్వితీయ మరియు తృతీయ స్థానంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్,గూడూరు విద్యార్థులు భరత్ సింహ మరియు సుభాష్ ద్వితీయ మరియు తృతీయ స్థానం సాధించగా విద్యార్థులకు షీల్డ్, సర్టిఫికెట్ ను కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ , బహుకరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంస పత్రముతో పాటు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ద్వారా రచింపబడిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాన్ని అందించినారు. విద్యార్థులందరికీ స్వీట్లు, స్నాక్స్ అందించారు. ల ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టెన్సిన్ డోల్మా, రితేష్ మౌర్య ,సతీష్ చౌదరి ,దుర్గాప్రసాద్, క్రాంతి, శ్రీలత ,ఆఫ్రిన్, శుక్ల ,సుమిత్, భాస్కర్ ,బాబా ఫిరోజ్, అమన్ పాషా ,సౌజన్య ,శృతి ,తపస్వి, యాస్మిన్, మోసిన్ బేగ్, జితేందర్, వర్మ, ఇమాముద్దీన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చూస్తుండగానే మూడవ అంతస్తు నుండి దూకిన విద్యార్థి!



అనంతపురం జిల్లాలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న చరణ్ సడెన్‌గా కాలేజ్ బిల్డింగ్‌పై నుంచి దూకేశాడు. క్లాస్ రూం నుంచి బయటకు వచ్చి.. అంతా చూస్తుండగానే మూడో అంతస్తు రెయిలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియలేదు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కాలేజ్ ఎదుట ఆందోళనను నిర్వహించాయి.ఇంటర్ విద్యార్థి చరణ్ ఆత్మహత్య చేసుకున్న తీరు అందరిని కలచివేసింది. ఈ హృదయ విదారక ఘటన కాలేజీ సెక్యూరిటీ కెమెరాలో రికార్డయింది. ఓ ప్రైవేట్ కాలేజీకి చెందిన విద్యార్థి ఉదయం 10:15 గంటల సమయంలో అకస్మాత్తుగా తరగతి మధ్యలో బయటకు వచ్చి ఈ చర్యకు పూనుకున్నాడు. విద్యార్థి క్లాస్ రూమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత భవనం అంచుపై నుంచి దూకినట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపించింది. ఘటన జరిగిన సమయంలో క్లాస్‌లో పాఠాలు జరుగుతున్నాయి. ఆ విద్యార్థి ఎలాంటి కమ్యూనికేషన్ లేకుండా క్లాస్ నుంచి వెళ్లిపోయినట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత నేరుగా భవనం అంచుకు చేరుకుని మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. విద్యార్థి ఈ చర్య పాల్పడ్డ వెంటనే, అతని సహవిద్యార్థులు బయటికి పరిగెత్తారు. హుటాహుటీన విద్యార్థి చరణ్‌ను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.ఈ ఘటన వెనుక కారణాలు ఇంకా తెలియరాలేదు. అనేక కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థిని ఆత్మహత్యకు ఎందుకు పాల్పడ్డాడనే దానిపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ లోతుగా విచారణ జరుపుతామని పోలీసులు తెలిపారు. అలాగే విద్యార్థి మానసిక స్థితిపై కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడి సమాచారం సేకరిస్తున్నారు.

## నిజమైన గౌరవం ఆత్మగౌరవంతోనే మొదలు

- హెరిటేజ్ గ్రూప్ ఆఫ్ కంపెనీల వ్యవస్థాపకుడు కేఆర్ గంగాధరన్
- ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు





హైదరాబాద్, తెలంగాణ సేన: నిజమైన గౌరవం ఆత్మగౌరవంతోనే మొదలవుతుందని హెరిటేజ్ గ్రూప్ ఆఫ్ కంపెనీల వ్యవస్థాపకుడు కేఆర్ గంగాధరన్ తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాంతీయ వనరుల శిక్షణా కేంద్రం (హైదరాబాద్)తో కలిసి 'అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం' వేడుకలను సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ హరి హర కళా భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ గౌరవం చుట్టూ కేంద్రీకృతమై ఉందన్నారు. మనల్ని మనం గౌరవించుకున్నప్పుడు.. సహజంగానే ఇతరుల నుంచి గౌరవాన్ని ప్రేరేపించగలమని చెప్పారు. వయోవృద్ధులు జాతీయ సంపద అని, సమాజానికి అమూల్యమైన వనరు అని, సీనియర్ సిటిజన్లపై వయోవృద్ధుల జాతీయ విధానం (1999) హైలైట్ చేసిందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి కూడా యువతతో సమానంగా వయోవృద్ధులు సమాజ ప్రగతికి సమానంగా తోడ్పడతారని పేర్కొందన్నారు. మన వయస్సును, మన ప్రయాణం, దానితో వచ్చే అమూల్యమైన జ్ఞానాన్ని గర్వించాలన్నారు. వయస్సు అంటే కేవలం పెద్దవారిగా మారడం కాదని, అనుభవాలు, జ్ఞాపకాలు, శ్రేయస్సుతో సమృద్ధిగా పెరగడమని గుర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన వయస్సులో ఉన్న వ్యక్తులను కలవడంలో ఒక ప్రత్యేకమైన ఆనందం ఉంటుందన్నారు. ప్రత్యేకించి మనం పెద్ద సంఖ్యలో కలిసినప్పుడు ఆ వాతావరణం ఉత్సాహపూరితమైన వేడుకగా మారుతుందన్నారు. ఆత్మీయతతో, ఉత్సాహంతో నిండిన వేడుకగా కనిపిస్తుందన్నారు. ఈ సందర్భాలు మన ఆనందాలను పంచుకోవడానికి, జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి, మన శ్రమలను తేలిక చేసుకోవడానికి అవకాశాలను కల్పిస్తాయన్నారు. ఇలాంటి క్షణాలలో మనకు సాంత్వన, అవగాహన, మన యాత్రను నిజంగా అర్థం చేసుకునే వారితో ఉన్నాదని తెలిసినప్పుడు, మనస్సు కొత్త ఉత్సాహాన్ని పొందుతుందన్నారు. జీవితం మన ప్రయాణాన్ని పంచుకునే వారితో కలిసి ఉన్నప్పుడు ఎక్కువగా ఆనందించగలమనే సత్యానికి ఈ సమావేశాలు గుర్తింపు ఇస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఆసరా సెంట్రల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సీనియర్ సిటిజన్లలో నమ్మకం, ఉత్సాహాన్ని పెంపొందించి ఆరోగ్యకరంగా, సమృద్ధిగా జీవించేందుకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. తెలంగాణలో సీనియర్ సిటిజన్స్ ముఖ్యమైన భాగంగా ఉన్నారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 16 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 15 శాతం కలరన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు మద్దతు ఇచ్చేందుకు ఆర్టీసీ ఛార్జీలపై 30 శాతం తగ్గింపు కల్పిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని రైలు ప్రయాణ ఛార్జీల మినహాయింపును పునరుద్ధరించమని విజ్ఞప్తి చేశామన్నారు. తద్వారా సీనియర్ సిటిజన్లకు చవకైన ప్రయాణ అవకాశాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మా అభ్యర్థన మేరకు.. గౌరవ గవర్నర్ హైదరాబాద్‌లో సీనియర్ సిటిజన్ల కోసం రూ. 6 కోట్ల వ్యయంతో పది మల్టీ–డిసిప్లినరీ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారన్నారు. ఈ కేంద్రాలు ఆరోగ్యం, వినోదం, సామాజిక ప్రోత్సాహానికి కేంద్ర బిందువులుగా సేవలందిస్తాయని తెలిపారు. ఇవి వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయని చెప్పారు. సీనియర్ సిటిజన్ల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, శ్రేయస్సును పెంపొందించడం, ఆయుష్షును పొడిగించడం లక్ష్యంగా వివిధ సామాజిక కార్యక్రమాలపై పని చేస్తున్నామని తెలిపారు. ఈ ఈవెంట్ ఈ సంవత్సరం థీమ్ 'ఏజింగ్ విత్ డిగ్నిటీ: ది ఇంపార్టెన్స్ ఆఫ్ స్ట్రెంత్నింగ్ కేర్ అండ్ సపోర్ట్ సిస్టమ్స్ ఫర్ ఒల్డర్ పర్సన్స్' వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ, దృఢమైన మద్దతును పెంపొందించడం ప్రాముఖ్యతను ఈ వేడుక నొక్కి చెబుతుంది. దయా భావం, సమగ్రతతో కూడిన భవిష్యత్తును ప్రోత్సహించే లక్ష్యంతో ఈ వేడుక నిర్వహించారు.

### ఉత్సాహం నింపిన వాకథాన్

ఈ వేడుకలో మహబూబ్ కళాశాల, ఆర్పీ రోడ్ నుంచి హరి హర కళాభవన్, ఎస్డీ రోడ్ వరకు వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌లో 70 ఏళ్లు పైబడిన 120 మంది సీనియర్ సిటిజన్స్ సహా నాలుగు వందల మంది హాజరయ్యారు. వీరికి మద్దతుగా యాభై మందికి పైగా స్కూల్ పిల్లలు చప్పట్లు కొడుతూ వారిలో ఉత్సాహాన్ని మరింత పెంచారు. 2030 నాటికి భారతదేశంలో సీనియర్ సిటిజన్స్ జనాభా 160 మిలియన్లను మించిపోతుందని అంచనా వేయబడింది. ఈ జనాభా మార్పు వల్ల అన్ని స్థాయిల్లో విస్తృత మద్దతు అవసరాన్ని తెలియజేస్తుంది. ప్రజలు వృద్ధాప్యానికి చేరుకుంటున్న కొద్దీ, సమగ్ర ఆరోగ్య సంరక్షణ, ప్రత్యేక సేవలు, బలమైన సామాజిక మద్దతు పట్ల డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా మతిమరుపు వంటి సంక్లిష్ట పరిస్థితులతో బాధపడే వృద్ధులకు అవసరాలను తీర్చేందుకు కరుణతో కూడిన, సహజీవనానికి అనుకూలమైన, సన్నద్ధమైన వ్యవస్థను సృష్టించాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫౌండేషన్ ఆర్ఆర్‌టీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర రెడ్డి పాల్గొన్నారు.

### హెరిటేజ్ ఫౌండేషన్ గురించి

హెరిటేజ్ ఫౌండేషన్ అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులను కవర్ చేసే వృద్ధాప్యంపై నియమించబడిన ప్రాంతీయ వనరులు, శిక్షణా కేంద్రం. ఈ ఫౌండేషన్ 1994లో ప్రారంభమైంది. అప్పటి నుంచి సీనియర్ సిటిజన్స్ సంరక్షణలో నిమగ్నమై ఉంది. సీనియర్ సిటిజన్స్, ఆయా కుటుంబాలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలతో నిమగ్నమై ఉంది. ఈ ఫౌండేషన్ 1997 నుంచి వృద్ధాప్యంపై భారతీయ విధాన రూపకల్పనలో కూడా పాలుపంచుకుంది. అనేక మందికి సేవలు అందించింది. భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు వృద్ధులపై జాతీయ విధానం 1999, తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007, వృద్ధుల కోసం సహాయక పరికరాలను రూపొందించడం, కన్సల్టెంట్ వంటి వాటిని సమీక్షించడానికి ఒక కమిటీతో సహా సీనియర్ సిటిజన్‌లకు సంబంధించిన అనేక విధాన కార్యక్రమాలతో ఫౌండేషన్ కూడా పాలుపంచుకుంది.

యూఎన్ఎఫ్పీఏ భారతదేశం, డబ్ల్యూహెచ్ఓ ఎస్ఈఏఆర్ తాత్కాలిక సలహాదారు, యునైటెడ్ నేషన్స్, వైట్ ఇతరులలో వృద్ధాప్యంపై హౌస్ కాన్ఫరెన్స్ లో పాల్గొంది. హెరిటేజ్ ఫౌండేషన్ సీనియర్ సిటిజన్స్ సానుకూల, ప్రోత్సాహక సంరక్షణను ప్రోత్సహిస్తుంది. శిక్షణా సంరక్షకులకు, కళాశాలలు, పాఠశాలల్లో ఇంటర్‌జెనరేషన్ ప్రోగ్రామ్‌లు, గోల్డెన్ కపుల్స్, బెస్ట్ మేడ్ ఫర్ ఈచ్ అదర్ గ్రాండ్ పేరెంట్ గ్రాండ్ చైల్డ్, సీనియర్ సిటిజన్‌లచే ఫ్యాషన్ షోలు, ఇంటర్‌జెనరేషన్ సంగీతం, నృత్యం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259



### తక్కువ పెట్టుబడితో..

# రోజుకు రూ.10 వేలు లాభం

ప్రభుత్వ ఉద్యోగాలా లేవు. ప్రైవేట్ ఉద్యోగాలు ఉన్నా.. వాటికి ఎక్కడ చూసినా.. విపరీతమైన పోటీ ఉంది.. ఉంటోంది. దీంతో సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించుకొందామా? అంటే.. వాటిని ప్రారంభిస్తే.. నష్టాలు వస్తాయేమో అనే మీమాంసం... పలువురిని టెన్షన్ పెడుతోంది. అలాంటి వేళ.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే వ్యాపారాలు కొన్ని ఉన్నాయి. అంతేకాదు.. ఓ వేళ మీరు వ్యాపారం ప్రారంభిస్తే.. ప్రభుత్వం సైతం మీకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తుంది. అదే గొర్రెల పెంపకం వ్యాపారం. ప్రస్తుత వేళ.. ఈ వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉంది. అంతేకాదు.. అతి పెద్ద వ్యాపారంగా కూడా ఎదిగింది.

దీనిలో ఓ ప్రత్యేకత సంతరించుకొంది. ఇందులో నష్టం చాలా తక్కువగా ఉంటుంది. గొర్రెల మాంసం, పాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అందువల్ల ఈ వ్యాపారంలోని లాభాలు అధికంగా ఉంటాయి. నష్టాలు చాలా స్వల్పంగా ఉంటాయని ఈ వ్యాపారం చేసిన వారు చెబుతారు. గొర్రెల మాంసంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే గొర్రె పాలలో అధిక ఔషధ గుణాలు ఉంటాయి.ఇక గొర్రెల కాళ్ల నుంచి ఎన్నో రకాల ఉత్పత్తులు తయారవుతాయి. దీంతో గొర్రెల వ్యాపారంతో భారీగా నగదు సంపాదించవచ్చు. కానీ ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలంటే.. సరైన అవగాహన ఉండాలి. లేకుంటే నష్టాల పాలయ్యే అవకాశాలే ఎక్కువ.గొర్రెల పెంపకంలో కొన్ని మెళకువలు: వీటి పెంపకంలో కొన్ని మెళకువలు పాటించాల్సి ఉంటుంది. వాటిని జాగ్రత్తగా పాటిస్తే.. మంచి ఆదాయం సమకూరుకోవచ్చు. ఓ వేళ గొర్రెలను పెంచుతోంటే.. వాటిని తరచు శుభ్రం చేయాలి. వాటికి ఫెనైల్ లేదా డిజిన్ఫెక్టెంట్ స్ప్రే చేయడం ద్వారా గొర్రెలను సంక్రమణాల నుంచి రక్షించవచ్చు. శుభ్రతే.. గొర్రెలకు వ్యాధుల నుంచి కాపాడుతోంది. ఇక గొర్రెలను చలికాలంలో చాలా ప్రత్యేకంగా చూసుకోవాల్సి ఉంది.్లని వాతావరణంలో గొర్రెలను వేడిగా ఉంచేందుకు... నేలపై పసుపు చల్లి.. నీటి నుంచి వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి గోడలకు రంగ వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా హానికరమన సూక్షజీవాలను తొలగించవచ్చు. దీని ద్వారా గొర్రెలకు వేగంగా వ్యాధులు సంక్రమించవు. ఇక గొర్రెల వయస్సు, బరువు ప్రకారం.. పోషకాహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. చలికాలంలో వాటికి రోగనిరోధక శక్తిని పెంచేందుకు బలవర్ధకమైన ఆహారం అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మటన్‌కు భారీగా డిమాండ్ ఉంది. అటువంటి పరిస్థితుల్లో.. ఈ వ్యాపారాన్ని చేపట్టేందుకు అత్యధికులు ఆసక్తి కనబరుస్తున్నారు. గొర్రెల పెంపకంలో మంచి సంరక్షణ, సరైన పోషకాహారం ఇవ్వడం ద్వారా ఇది రైతుల కోసం ఒక స్థిర ఆదాయ వనరుగా మారుతోంది. నిపుణుల సూచనలను పాటించడం ద్వారా గొర్రెల పెంపకం మరింత లాభసాటిగా మారుతోంది. ఈ వ్యాపారం వల్ల స్వల్ప వ్యవధిలో.. అధిక మొత్తంలో నగదు సంపాదించే అవకాశం ఉంది. అదీకాక ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలను కొంటే.. బ్యాంకులకు కానీ.. పశు సంవర్ధక శాఖ అధికారులను కానీ సంప్రదిస్తే.. అందుకు సంబంధించిన వివరాలను వారు వివరిస్తారు.

# దావోస్‌లో అంబానీ బిగ్ డీల్

దేశంలోనే మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద కంపెనీ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్.. విస్తృతంగా పెట్టుబడులు పెడుతుందన్న సంగతి తెలిసిందే. తన కార్యకలాపాల్ని వేగంగా విస్తరించుకుంటోంది. ఆయా రంగాలకు వ్యాపారాల్ని విస్తరిస్తోంది కూడా. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే పెద్ద పెద్ద కంపెనీలు, డేటా సెంటర్లు ఇలా బాగానే ఉన్నాయి. ఇప్పుడు దావోస్ వేదికగా జరుగుతున్నటువంటి వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కూడా పెద్ద మొత్తంలో డీల్స్ చేసుకోవడం విశేషం. తాజాగా.. మహారాష్ట్ర ప్రభుత్వంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ పలు అవగాహనా ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలన్నింటి విలువ ఏకంగా రూ. 3 లక్షల కోట్లకు మించి ఉంటుందని తెలిపింది.న్యూ ఎనర్జీ, రిటైల్, హాస్పిటాలిటీ, హై-టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇలా పలు రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. ఈ అన్ని ఒప్పందాలతో రాష్ట్రంలో ఏకంగా 3 లక్షల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని అంచనా వేసింది. ఈ మేరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్లలో ఒకరైన అనంత్ అంబానీతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు .. అనంత్ అంబానీకి కూడా కృతజ్ఞతలు చెప్పారు ఫడణవీస్.ఈ సందర్భంగా.. వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర ఎంతో ఉందని అనంత్ అంబానీ ప్రశంసించారు. ఈ క్రమంలోనే తాము కూడా మహారాష్ట్ర అభివృద్ధిలో భాగం కావడం.. అక్కడ విశేషంగా పెట్టుబడులు పెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. భారత్.. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు.. మహారాష్ట్ర కీలకంగా వ్యవహరిస్తుందని.. అందుకు అనుగుణంగా దాంట్లో తాము కూడా కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. త్వరలోనే మహారాష్ట్ర 1 ట్రిలియన్ డాలర్లు సృష్టిస్తుందని చెప్పుకొచ్చారు.

### ప్రతి ట్రాన్సాక్షన్‌పై

# రివార్డ్

ఇటీవలి కాలంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగింది. అయితే ఇదే సమయంలో చాలా బ్యాంకులు క్రెడిట్ కార్డులపై రివార్డ్ పాయింట్లు, క్యాష్ బ్యాక్‌లపై కోతలు పెట్టాయి. దీంతో చాలా మంది కొత్త కార్డులు తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిస్థితిని అందిపుచ్చుకుంటే ప్రైవేట్ రంగానికి చెందిన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ సరికొత్త క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. రూపే భాగస్వామ్యంతో ఫస్ట్ ఎర్న్ పేరుతో యూపీఐ ఆధారిత సెక్యూర్డ్ క్రెడిట్ కార్డును తెచ్చింది. తమ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారికి ఈ కార్డులు జారీ చేయనున్నారు.ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తీసుకొచ్చిన ఫస్ట్ ఎర్న్ కార్డు సాయంతో కస్టమర్లు యూపీఐ లావాదేవీలు జరపవచ్చు. అలాగే ప్రతి ట్రాన్సాక్షన్‌పై క్యాష్ బ్యాక్, రివార్డులు పొందొచ్చని బ్యాంక్ తెలిపింది. ఇది ఒక వర్చువల్ క్రెడిట్ కార్డ్. ఈ కార్డు ద్వారా సౌకర్యవంతంగా ట్రాన్సాక్షన్లు నిర్వహించవచ్చని బ్యాంక్ తెలిపింది. ఇక కొత్త కార్డ్ హోల్డర్లు మొదటి యూపీఐ ట్రాన్సాక్షన్లపై 100 శాతం (రూ.500 వరకు) క్యాష్ బ్యాక్ పొందొచ్చని తెలిపింది. ఈ కార్డు పొందిన 15 రోజుల వరక ఈ యూపీఐ క్యాష్ బ్యాక్ అందుబాటులో ఉంటుంది.

## బీపీసీఎల్ రూ.5 డివిడెండ్

ఆయిల్ రిఫైనింగ్ కంపెనీ బీపీసీఎల్ మూడో త్రైమాసికంలో 36.85 వృద్ధితో రూ.4,649 కోట్ల స్టాండ్ అలోన్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికరలాభం రూ.3,397 కోట్లుంది. అయితే కంపెనీ ఆదాయం మాత్రం 1.86 శాతం క్షీణించి రూ.1,29,946.95 కోట్ల నుంచి రూ.1,27,520.50 కోట్లకు దిగజారింది. వాటాదారులకు కంపెనీ రూ.10 ముఖవిలువ గల ఒక్కో షేరుపై రూ.5 మధ్యంతర డివిడెండు ప్రకటించింది. ఇందుకు అర్హత సాధించేందుకు జనవరి 29 రికార్డు తేదీగా నిర్ణయించింది.

# మహిళలకు బిగ్ షాక్ బంగారం ధర ఎంత పెరిగిందంటే..



బిజినెస్ డెస్క్: బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. నిన్న (బుధవారం) స్వల్పంగా తగ్గిన పసిడి ధర నేడు (23-01-2025) మళ్లీ పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.75,400 ఉండగా.. ఇవాళ ఉదయం 06:30 గంటల సమయానికి తులానికి రూ.10ల చొప్పున పెరిగి రూ.75,410కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర నిన్న రూ.82,240 ఉండగా.. నేడు తులానికి రూ.10లు పెరిగి రూ.82,250 వద్ద కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల తులం పసిడి ధర నిన్నటి ధరలతో పోలిస్తే రూ.10లు పెరిగి రూ.75,260 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.10లు పెరిగి రూ.82,100గా ఉంది. దేశంలో వెండి ధరలు స్వల్ప ఊరటనిచ్చాయి. ఢిల్లీలో బుధవారం కిలో వెండి రూ.96,500 ఉండగా.. నేడు కిలోకు రూ.100 తగ్గి రూ.96,400గా ఉంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో నిన్న కిలో వెండి రూ.1,04,000 పలకగా.. నేడు కిలోకు రూ.100 తగ్గి రూ.1,03,900 పలుకుతోంది.

# మార్కెట్లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440



న్యూఢిల్లీ: రాయల్ ఎన్‌ఫీల్డ్ బుధవారం 'స్క్రామ్ 440' మోటార్ సైకిల్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. దీని ప్రారంభ ధర రూ.2.08 లక్షలు. స్క్రామ్ 411 స్థానాన్ని భర్తీ చేసేందుకు కంపెనీ ఈ బైక్‌ను గత ఏడాది గోవాలో నిర్వహించిన మోటోవెర్స్ షోలోనే ఆవిష్కరించింది. అయితే, బైక్ ఇంజిన్‌తోపాటు పనితీరు, డిజైన్‌ను మరింత అప్‌గ్రేడ్ చేసి తాజాగా కస్టమర్లకు అందుబాటులోకి తెచ్చింది. ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400ఎక్స్‌కు పోటీగా రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ బైక్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది.

# రూ.250తో సిప్!

**దేశంలో మ్యూచువల్ ఫండ్ల పరిధిని మరింత విస్తరించడంతో పాటు అల్పాదాయ వర్గాల ప్రజలు కూడా చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టేందుకు వీలు కల్పించేలా సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం మ్యూచువల్ ఫండ్ల..**

న్యూఢిల్లీ: దేశంలో మ్యూచువల్ ఫండ్ల పరిధిని మరింత విస్తరించడంతో పాటు అల్పాదాయ వర్గాల ప్రజలు కూడా చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టేందుకు వీలు కల్పించేలా సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం మ్యూచువల్ ఫండ్ల సాచెటైజేషన్‌కు (ఉత్పత్తులు లేదా ఆర్థిక సేవలను అతి స్వల్ప ధరకు అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ) శ్రీకారం చుట్టింది. కేవలం రూ.250 క్రమానుగత పెట్టుబడి ప్రణాళిక (సిప్) ద్వారా మ్యూచువల్ ఫండ్ యూనిట్లను కొనుగోలు చేసేందుకు వీలు కల్పించాలని ప్రతిపాదించింది. డెట్, సెక్టార్ ఆధారిత, థీమాటిక్ పథకాలతో పాటు స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఈక్విటీ స్కీమ్ విభాగాలు మినహా ఏదైనా పథకంలో స్మాల్ టికెట్ సిప్‌ను ఆఫర్ చేయవచ్చని సెబీ స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన చర్చా పత్రాన్ని సెబీ బుధవారం విడుదల చేసింది. తమ ప్రతిపాదనలపై వచ్చేనెల 6 నాటికి అభిప్రాయాలు, సూచనలు తెలుపాలని ప్రజలను కోరింది.

# కొత్త హలాల్ షాంపూ

హిజాబ్ ధరించిన ఒక మహిళ తలకు షాంపూ పెడుతున్న ఒక ఫోటోతో పాటుగా హీజాయిస్ ఉంటుంక్ హిజాబ్ అనే షాంపూ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి (ఇక్కడ చూడొచ్చు). మార్కెట్లోకి వచ్చిన కొత్త హలాల్ షాంపూ ద్వారా హిజాబ్ వేసుకొని తల స్నానం చేసినా శిరోజాలు దట్టగా పెరుగుతాయని ఆ ఫోటోలతో రాసుకొచ్చారు. ఈ క్లెయిమ్‌తో ఫోటోలను వైరల్ చేస్తున్నారు. మరి హిజాబ్ పై నుంచే షాంపూ ( ఇక్కడ చూడొచ్చు) పెట్టుకోవచ్చా? నిజంగానే తల వెంట్రుకలు దట్టగా పెరుగుతాయా? ఈ క్లెయిమ్‌లో నిజమెంతా? అంటే అది ఒక తప్పుడు క్లెయిమ్‌గా తేలింది. అలాంటి షాంపూ లేదని తెలిసింది. అది ఎలాగో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.క్లెయిమ్‌లో చూపించిన విధంగా హిజాబ్ ధరించిన ఫోటోకు, షాంపూకి ఎలాంటి సంబంధం లేదు. ఈ గ్రాఫిక్‌ను అనే మీమ్ పేజీ ద్వారా తీసుకున్నారు. హిజాబ్ ధరించే వాళ్ల కోసం మార్కెట్లో ఉన్న రీజయిన్ షాంపూ కవర్, మలేసియాకు చెందిన ప్రొడక్షన్ మీడియా నిర్మాణ సంస్థ చేసిన పాత సన్ సిల్క్ హెయిర్ షాంపూ అడ్వర్టైజ్‌మెంట్ స్పూఫ్ (పేరడీ) వీడియోలోని ఒక స్క్రీన్ షాట్ ఉపయోగించారు. ఈ రెండింటిని జోడించి మీమ్ తయారు చేసినట్లు తేలింది. అందుకే ఈ పోస్టులో చేస్తున్న క్లెయిమ్ పూర్తిగా తప్పు.

# పిల్లల కోసం కేంద్రం కొత్త స్కీమ్

కేంద్ర ప్రభుత్వం గత వార్షిక బడ్జెట్‌లో 18 ఏళ్ల వయసులోపు వారి కోసం సరికొత్త పెన్షన్ స్కీమ్ నేషనల్ పెన్షన్ సిస్టమ్ వాత్సల్య తీసుకొచ్చింది. చిన్న వయసులోనే పెట్టుబడులు ప్రారంభించడం ద్వారా రిటైర్మెంట్ నాటికి పెద్ద మొత్తంలో సంపద చేతికి అందుతుంది. జాతీయ పింఛను పథకంలో మైనర్ల కోసం తీసుకొచ్చిన ఈ కొత్త పథకాన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ, డెవలప్మెంట్ అథారిటీ నిర్వహిస్తుంది. ఈ పథకాన్ని గతేడాది జులైలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2024-25లో తీసుకొచ్చారు. తమ పిల్లల కోసం పెట్టుబడులు పెట్టేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు కేంద్రం తెలిపింది.తమ పిల్లలకు భవిష్యత్తులో ఆర్థిక భరోసా కల్పించేందుకు పెట్టుబడి పెట్టాలనుకునే తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు ఎన్‌పీఎస్ వాత్సల్య స్కీమ్ ప్రకటించారు. అయితే, ఈ స్కీమ్ ద్వారా చేసే పెట్టుబడులపై పన్ను మినహాయింపులకు సంబంధించి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటి వరకు ఈ స్కీమ్ ద్వారా లభించే ట్యాక్స్ బెనిఫిట్స్ పై ఏ ప్రకటన చేయలేదు. దీంతో పిల్లల కోసం పెట్టుబడి చేస్తున్నందున తల్లిదండ్రులకు ట్యాక్స్ బెనిఫిట్స్ కల్పించాలనే డిమాండ్లు వస్తున్నాయి. దీంతో చాలా మంది ఇన్వెస్టర్లు ఫిబ్రవరి 1, 2025 రోజున ప్రవేశపెట్టే బడ్జెట్ 2025 కోసం ఎదురుచూస్తున్నారు. ఈ బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరి ప్రభుత్వం ట్యాక్స్ బెనిఫిట్స్ పై ఏదైనా ప్రకటన చేయనుందా? అనేది నిపుణుల మాటల్లో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఎన్‌పీఎస్ వాత్సల్య పెన్షన్ స్కీమ్ పై ట్యాక్స్ బెనిఫిట్స్‌కు సంబంధించి బాంబే ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ కింజాల్ భుటా ఎకనామిక్ టైమ్స్‌తో మాట్లాడారు. వాత్సల్య అనేది ఒక పెన్షన్ స్కీమ్. ఈ పథకాన్ని 18 ఏళ్ల వయసు లోపు ఉండే భారతీయ మైనర్ల కోసం సెప్టెంబర్ 2024 లో లాంచ్ చేశారు. అయితే, జులై బడ్జెట్ 2024 తర్వాత లాంచ్ చేశారు కాబట్టి ఈ స్కీమ్‌లోని పెట్టుబడులకు సెక్షన్ 80 కింద ఇప్పటి వరకు ఎలాంటి ట్యాక్స్ బెనిఫిట్స్ ప్రకటించలేదు. ఈ పథకాన్ని ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులకు ట్యాక్స్ బెనిఫిట్స్ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ లో పెట్టుబడులపై తల్లిదండ్రులకు సెక్షన్ 80సీ ద్వారా రూ.1.50 లక్షల వరకు ట్యాక్స్ బెనిఫిట్స్ ఇస్తున్నారు. అలాంటి బెనిఫిట్స్ ఎన్పీఎస్ వాత్సల్యకు సైతం కల్పించవచ్చు.' అని కింజాల్ భుటా తెలిపారు.

# ఎలాన్ మస్క్ క్షమాపణలు చెప్పాల్సిందే

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు.. టెస్లా, స్పేస్‌ఎక్స్, ట్విటర్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అంటే ఇప్పుడు పాకిస్తాన్ గుర్రుగా ఉంది. ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ కంపెనీ.. పాకిస్తాన్‌లో శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు మొదలుపెట్టాలని భావిస్తుండగా.. అందుకోసం పాక్ ప్రభుత్వానికి అప్లై చేసుకున్నారు. అయితే పాక్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు ప్రారంభించాలంటే.. తమ దేశంపై ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది. అయితే ఎలాన్ మస్క్.. ఇటీవల పాకిస్తాన్‌పై తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలకు పాక్ నేతల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా ఎలాన్ మస్క్ సారీ చెప్పాల్సిందేనంటూ పాక్ పట్టుబడుతోంది. ఎలాన్ మస్క్ మాటలతో అంతర్జాతీయంగా పాక్ పరువు పోయింది. దీంతో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్‌కు చెందిన శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ విభాగం స్టార్‌లింక్.. ఇంటర్నెట్ సేవలు అందించేందుకు పాకిస్తాన్‌లో అప్లై చేసుకుంది. అయితే ఈ విషయాన్ని పాక్ అధికారులు పరిశీలిస్తుండగా.. దీనిపై ఐటీ, టెలికమ్యూనికేషన్‌కు సంబంధించిన సెనెట్ కమిటీ, అధికారుల మధ్య చర్చ జరిగింది. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన కమిటీ ఛైర్మన్ పల్వాషా మహమ్మద్ ఖాన్.. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలను చట్టసభ్యులు ఖండించారని.. అందుకు మస్క్ క్షమాపణలు చెప్పాలని పేర్కొన్నారు. అయితే ఇది కండిషన్ అని తాము చెప్పడం లేదని పేర్కొన్న పల్వాషా.. చర్చల్లో ఇది ఒక భాగంగా ఉండాలని.. దీనిపై ప్రభుత్వానికి తాము సిఫారసుచేస్తామని తెలిపారు. బ్రిటన్‌లో గ్రూమింగ్ గ్యాంగ్స్ తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఆ గ్యాంగ్స్ వెనుక బ్రిటిష్ పాకిస్తానీల హస్తం ఉందని ఆరోపణలున్నాయి. ఈ గ్రూమింగ్ గ్యాంగ్స్ గురించి ఎలాన్ మస్క్ ఒక పోస్ట్ చేశారు. 2008-2013 మధ్య పాకిస్తాన్ వ్యక్తి ఓల్డ్ హెూమ్‌లో లైంగిక వేధింపుల గ్యాంగ్‌లను నిర్వహించినా.. అప్పుడు క్రౌన్ ప్రాసిక్యూషన్ హెడ్‌గా ఉన్న ప్రస్తుత బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ పట్టించుకోలేదని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అయితే ఆ గ్రూప్‌ను ఆసియా గ్రూమింగ్ గ్యాంగ్ అంటూ పేర్కొనడాన్ని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ఖండిస్తూ.. వాటిని పాకిస్తాన్ గ్రూమింగ్ గ్యాంగ్స్ అని పిలవాలని సూచించారు. అయితే ఆ పోస్ట్ నిజమే అంటూ ప్రియాంక చతుర్వేది పోస్ట్‌కు ఎలాన్ మస్క్ బదులివ్వడం పాక్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి.

# తైవాన్‌కు చుక్కలు చూపిస్తున్న ఇగ్వానాలు



సాధారణంగా ఎలుకలు పంట పొలాలను నాశనం చేస్తూ రైతులకు చుక్కలు చూపించడం గురించి మనకు తెలుసు. అలాగే కర్షకులు కూడా వాటిని చంపేందుకు పిల్లుల్ని పెంచడమో, విషం పెట్టడమో చేస్తుంటారు. ఇదంతా మనకు సర్వసాధారణమే. కానీ తైవాన్ రైతులను మాత్రం ఇగ్వానాలు అనే జీవులు ఇబ్బంది పెడుతున్నాయట. ఈక్రమంలోనే అక్కడి సర్కారు వాటిని చంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం లక్షా 20 వేల ఇగ్వానాలను హతమార్చేందుకు చర్యలు చేపట్టింది. అసలు ఇగ్వానాలు అంటే ఏంటి.. అసలు అవి పంటలను ఎలా నాశనం చేస్తున్నాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం. చూసేందుకు ఊసరవెల్లిలాగే కనిపించే ఇగ్వానాలు ఆకుపచ్చ రంగులో మాత్రమే ఉంటాయి. రెండు అడుగుల పొడవుతో ఐదు కిలోల బరువు ఉండే ఇవి.. 20 ఏళ్ల వరకు జీవిస్తాయి. అలాగే ఆడ ఇగ్వానా ఒకసారి 80 గుడ్లను పెడుతుంది. చాలా మంది తైవాన్ ప్రజలు వీటిని ఇంట్లో కూడా పెంచుకుంటూ ఉంటారు. కానీ ఇంట్లో పెంచుకున్న ఈ జీవులు ఎక్కువ కాలం జీవించడం లేదట. కేవలం ఏడాది వరకు మాత్రమే ప్రాణాలతో ఉండి.. ఆపై చనిపోతుండగా.. ఇప్పుడిప్పుడే వీటి పెంపకాన్ని ఆపేస్తున్నారట. అయితే బల్లుల జాతికి చెందిన ఇవి ఆకులను ఆహారంగా తింటుటాయట. ఎక్కడో అడవుల్లో పెరుగుతూ.. చెట్లపై ఉండే ఆకులు, పండ్లు తింటూ జీవించే ఇవి.. ఈ మధ్య పంటపొలాల్లోకి వస్తున్నాయట. గుంపులుగా వచ్చి పంటలపై పడుతుండగా.. పొలాలన్నీ నాశనం అవుతున్నాయట. రాత్రి అవి పొలాల్లోకి చొస్తే.. తెల్లారే సరికి పంటలను పూర్తిగా మాయం చేస్తున్నాయట. గతేడాది కూడా ఇదే సమస్య ఎదుర్కొన్న తైవాన్.. మరోసారి ఈ సమస్య బారిన పడింది. అయితే విషయం గుర్తించిన సర్కారు.. గతేడాది లాగే ఈసారి కూడా ఇగ్వానాలను చంపాలని చూస్తోంది. ముఖ్యంగా పోయిన సారి ప్రత్యేక బృందాలను నియమించి మరీ 70 వేల ఇగ్వానాలను హతమార్చిన ప్రభుత్వం.. ఒక్క ఇగ్వానాను చంపినందుకు గాను 15 డాలర్లు అందజేసింది. అయితే ఈ సంవత్సరం మాత్రం పోయిన ఏడాదిలాగా సాంకేతిక పద్ధతుల్లో కాకుండా సాధారణ పద్ధతుల్లోనే చంపాలని భావిస్తోంది. దీని వల్ల ఖర్చు కూడా తగ్గుతుందని చూస్తోంది. ముఖ్యంగా ఈటెలు, బాణాలతో వాటిని చంపేయించాలని మార్గదర్శకాలు కూడా జారీ చేసే యోచనలో ఉంది. అయితే దేశ వ్యాప్తంగా మొత్తంగా 2 లక్షలకు పైగా ఇగ్వానాలు ఉండగా... లక్షా 20 వేల ఇగ్వానాలను చంపబోతుంది. ఇందుకోసం ఈసారి ప్రభుత్వం రైతుల సాయాన్ని కూడా కోరుతోంది. ఇగ్వానాలతో పాటు వాటి గుడ్లను గుర్తించేందుకు అధికారులకు సాయం చేయాలని చెబుతోంది.

# మరోసారి లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు



అగ్రరాజ్యం అమెరికాకు కార్చిచ్చు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మూడు వారాల కిందట లాస్ ఏంజెలెస్ మొదలైన కార్చిచ్చుతో లక్షల కోట్ల ఆస్తినష్టం వాటిల్లింది. తాజాగా, బుధవారం ఉత్తర లాస్ ఏంజెలెస్‌లో మరో కార్చిచ్చు అంటుకుంది. కాస్టాయిక్ లేక్ సమీపంలో చెలరేగిన మంటలు.. చుట్టుపక్కలకు వేగంగా వ్యాపిస్తున్నాయి. కొద్ది గంటల్లో 8 వేల ఎకరాల విస్తీర్ణంలో ప్రాంతం తగలబడిపోయింది. దీంతో సమీపంలోని సాంతా క్లారిటా నగరంలో ఉన్న 31 వేల మంది ప్రజలను హుటాహుటిన అధికారులు ఖాళీ చేయించి.. సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కొత్తగా కార్చిచ్చు చెలరేగడంతో స్థానికులను ఎమర్జెన్సీ విభాగం అప్రమత్తం చేసింది. వారి మొబైల్స్‌కు ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్‌లను పంపింది. మంటల్లో తన ఇళ్లు తగలబడిపోకూడదని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అని స్థానికుడు ఒకరు అన్నారు. మూడు వారాల నుంచి కొనసాగుతోన్న కార్చిచ్చులో ఇప్పటికే వేలాది భవనాలు, నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. హాలీవుడ్ సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖుల నివాసాలు మంటలకు ఆహుతయ్యాయి. వీరంతా కట్టుబట్టలతో ఆ ప్రాంతాన్ని వదలి వెళ్లాల్సి వచ్చింది. తాజాగా మరో కార్చిచ్చు చెలరేగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇది మరింత వేగంగా విస్తరిస్తుండటంతో తక్షమే ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లాలని లాస్ ఏంజెలెస్ కౌంటీ షరీఫ్ విభాగం చీఫ్ రాబర్ట్ జెన్‌సెన్ విజ్ఞప్తి చేశారు. సమీప జైళ్లలోని ఖైదీలను కూడా తరలిస్తున్నారు. కాస్టాయిక్‌లోని పిచెస్ డిటెన్షన్ సెంటర్ తరలింపు ఉత్తర్వుల ప్రకారం... దాదాపు 500 మంది ఖైదీలను వేరే చోటుకు తరలిస్తున్నట్లు లాస్ ఏంజిల్స్ కౌంటీ షెరీఫ్ రాబర్ట్ లూనా తెలిపారు. ఆ ప్రాంతంలోని ఇతర జైళ్లలోని దాదాపు 4,600 మంది ఖైదీలు అక్కడే ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తి, తరలించాల్సిన అవసరం వస్తే బస్సులు సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు. అటు, కార్చిచ్చు కారణంగా అమెరికా పశ్చిమ తీరంఎక్స్‌ప్రెస్‌వేలో కొంత భాగాన్ని మూసివేస్తున్నట్టు కాలిఫోర్నియా హైవే పెట్రోల్ అథారిటీ వెల్లడించింది. హెలికాప్టర్లు, విమానాల సాయంతో మంటలను అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నారు.

# మౌంట్ ఎవరెస్టే కాదు దాని ఫీజు కూడా ఆకాశాన్నంటుతోంది

మౌంట్ ఎవరెస్ట్.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం. ఈ పర్వతాన్ని అధిరోహించడానికి ఎంతో మంది కృషి చేస్తుంటారు. ముఖ్యంగా ఈ శిఖరాన్ని అధిరోహించాలంటే ఒంట్లో సత్తువతో పాటు చేతిలో డబ్బులు కూడా ఎక్కువే కావాలి. వాటిని సమకూర్చుకోవడానికే పర్వతారోహకులు అనేక తిప్పలు పడుతుంటే.. నేపాల్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ముఖ్యంగా మౌంట్ ఎవరెస్ట్ ఎక్కేందుకు వచ్చే వారి నుంచి తీసుకునే ఫీజును మరింతగా పెంచేసింది. ఒక్కసారిగా 36 శాతం ఫీజు పెంచడంతో అంతా షాక్ అవుతున్నారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించే విదేశీ అధిరోహకుల అనుమతి రుసుమును నేపాల్ సర్కారు తాజాగా పెంచింది. ముఖ్యంగా మార్చి నెల నుంచి మే నెల మధ్య దక్షిణ వైపు నుంచి ఎవరెస్ట్ పర్వతాన్ని ఎక్కే పర్వతారోహకులకు గతంలో 11 వేల డాలర్లు వసూలు చేసే ప్రభుత్వం.. వాటిని 15 వేల డాలర్లకు పెంచింది. అంటే గతంలో రూ.9.5 లక్షలు చెల్లించాల్సి ఉండగా.. ఇప్పుడు రూ.13 లక్షలు చెల్లించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని నేరుగా టూరిజం బోర్డు డైరెక్టర్ హారతి న్యుపేన్ తెలిపారు. ఇదే పర్వతాన్ని సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యలో ఎక్కే వారికి ఫీజును 5500 డాలర్ల నుంచి 7500 (రూ.6.5 లక్షలు) డాలర్లకు పెంచారు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య శీతాకాలంతో పాటు జూన్ నుంచి ఆగస్టు మధ్య వానా కాలంలో ఎవరెస్ట్ అధిరోహించాలనుకునే వారికి ఫీజును 2750 డాలర్ల నుంచి 3750 (రూ.3.2 లక్షలు) డాలర్లకు పెంచారు. అయితే పెంచిన ఈ ఫీజులు అన్నింటిని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి తీసుకు రాబోతున్నట్లు కూడా ప్రకటించారు.

# తెలుగింటి ఉషా చిలుకూరి గురించి తెగ వెతికేస్తున్న అమెరికన్లు

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఇటీవలె ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన కంటే ముందే అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం జరిగింది. అయితే జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు పక్కనే నిలబడిన ఆయన సతీమణి, భారత సంతతికి చెందిన ఉషా వాన్స్ (ఉషా చిలుకూరి) మొహంలో హావభావాలు.. బాగా వైరల్ అయ్యాయి. తన భర్త అమెరికా ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేస్తుంటే ఉషా వాన్స్.. ముఖకవళికలు అందర్నీ ఆకర్షించాయి. ఈ వీడియో ఇంటర్నేషనల్ మీడియాతోపాటు సోషల్ మీడియాలోనూ తెగ వైరల్ అయింది. దీంతో అసలు ఆమె ఎవరు.. ఉషా వాన్స్ వివరాలు ఏంటి అని అమెరికన్లు.. ఇంటర్నెట్‌లో తెగ శోధిస్తున్నారు. ఇక ఈ పదవికి ఎంపికైన తొలి ఇండియన్ అమెరికన్, హిందూ మహిళగా ఆమె రికార్డుల్లోకి ఎక్కారు. జేడీ వాన్స్ సతీమణి, భారత సంతతి మహిళ అయిన ఉషా వాన్స్ గురించి తెలుసుకునేందుకు గూగుల్‌లో అమెరికన్లు తెగ వెతికేస్తున్నారు. ఆమె మతం మతం ఏంటి.. ఉషా వాన్స్ పౌరసత్వం ఏంటి అనే పర్సనల్ సమాచారం కోసం సెర్చ్ చేశారు. అమెరికా కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగు అమ్మాయే ఈ ఉషా చిలుకూరి. ఉషా చిలుకూరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలోని వడ్లూరు గ్రామానికి చెందినవారు. ఉషా చిలుకూరి తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. 1986లో ఉష చిలుకూరి అమెరికాలోనే జన్మించారు.

# డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం నుంచి వెళ్లిపోవాలని జైశంకర్‌ను అడిగారా

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ ఇటీవలె అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ప్రపంచ దేశాల నుంచి అధినేతలు, ప్రతినిధులు, ప్రముఖులు, బిజినెస్‌మెన్‌లు హాజరయ్యారు. అయితే భారత్ నుంచి విదేశాంగ మంత్రి జైశంకర్.. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా.. అమెరికా అధికారులు జైశంకర్‌ను అక్కడి నుంచి వెళ్లాలని సూచించినట్లు ప్రస్తుతం ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. 35 సెకన్ల నిడివి ఉన్న ఒక వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అయితే ఆ వీడియోను ఫ్యాక్ట్‌చెక్ చేయగా.. అది నిజం కాదని తేలింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం సందర్భంగా జైశంకర్‌ను అధికారులు వెళ్లిపోవాలని సూచించినట్లు ఉన్న ఒక 35 సెకన్ల వీడియో క్లిప్ వైరల్ అవుతోంది. ఆ వీడియోను షేర్ చేస్తున్న నెటిజన్లు అమెరికా అధికారులు.. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను కోరినట్లు క్యాప్షన్ ఇస్తున్నారు. ఆ వైరల్ అవుతున్న వీడియోలో బ్యాక్‌గ్రౌండ్‌లో పాట వినిపిస్తుండగా.. జైశంకర్ అక్కడ ముందు వరుసలో నిలబడి ఉన్నారు. ఒక మహిళ పేపర్లు పట్టుకుని.. జైశంకర్ పక్కనే నిలబడి ఉండి.. వెనుక వైపు చేయి చూపిస్తున్నట్లు ఉంది. అయితే ఆ మహిళా అధికారి జైశంకర్‌ను వెనక్కి వెళ్లిపోవాలని కోరినట్లుగా సోషల్ మీడియాలో నెటిజన్లు వీడియోలు షేర్ చేస్తున్నారు. ఒక ట్విటర్ యూజర్.. ఆ వీడియోను షేర్ చేస్తూ.. అమెరికా అధికారులు జైశంకర్‌ను.. ఆ ఈవెంట్ నుంచి వెళ్లిపోవాలని డిమాండ్ చేయడం నిజంగా సిగ్గుచేటు అని పేర్కొన్నాడు. ఒక భారతీయుడిగా తాను ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపాడు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. అయితే వైరల్ అవుతున్న వీడియో తప్పు అని లాజికల్లీ ఫ్యాక్ట్స్




అనే ఫ్యాక్ట్‌చెక్‌లో తేలింది. జైశంకర్‌ని కాకుండా అతడికి ఎదురుగా నిలబడి ఉన్న ఫోటోగ్రాఫర్‌ను.. వెనక్కి వెళ్లాలని ఆ మహిళ చెప్పినట్లు స్పష్టంగా వీడియోలో కనిపిస్తోంది. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి సంబంధించి జాయింట్ కాంగ్రెషనల్ కమిటీ అధికారిక యూట్యూబ్ ఛానెల్ లైవ్ ఫుటేజీని పరిశీలించగా అసలు విషయం తెలిసింది. అందులో 3:08:34 గంటల వద్ద.. జైశంకర్ వద్ద నిలబడి ఉన్న ఫోటోగ్రాఫర్ కదులుతున్నట్లు కనిపిస్తోంది. 3:08:39 గంటల వద్ద ఎడమ వైపు నుంచి ఒక మహిళ ముందు వరుసకు చేరుకుని.. ఆ ఫోటోగ్రాఫర్ భుజాన్ని తాకి.. వెనకకు వెళ్లాలని చేతితో చూపుతూ సైగ చేశారు. ఆ పాట ముగియగానే 3:09:18 గంటల వద్ద ఆ ఫోటోగ్రాఫర్ లేచి వెనక్కి వెళ్లినట్లు కనిపిస్తోంది.

## సందర్శకులు రాకపోవడంతో

# దిగులు పెట్టుకున్న చేప

జపాన్: మనుషులను రోజూ చూసి చూసి అలవాటైన ఓ చేపకు.. కొన్నాళ్ల నుంచి ఎవరూ కనిపించకపోవడంతో బెంగ పెట్టుకుని ఆహారం కూడా మానేసింది. మనుషులు, జంతువులే కాకుండా చేప కూడా అలా చేస్తుందా..? అనుకుంటున్నారా! అవును మీరు వింటోంది నిజమే. విస్తుగొలిపే ఈ సంఘటన జపాన్‌లో చోటుచేసుకుంది. స్థానిక మీడియా కథనం ప్రకారం.. షిమోనోసెకిలోని కైక్యోకాన్ అక్వేరియం పునరుద్ధరణ పనులకోసం గత డిసెంబరులో మూసివేశారు. దాంతో సందర్శకుల రాక నిలిచిపోయింది. కానీ, రోజూ మనుషులను చూస్తూ ఉండే అందులోని ఉన్న సన్‌ఫిష్ కు ఆ పరిస్థితి నచ్చలేదు. దాంతో దిగులు పెట్టుకుని ఆహారం తీసుకోవడం మానేసింది. శరీరాన్ని ట్యాంక్‌కేసి రుద్దడం మొదలుపెట్టింది. అది అనారోగ్యానికి గురైందేమోనని, అజీర్తి సమస్యతో తిండి తినడం లేదని తొలుత అక్కడ సిబ్బంది అనుకున్నారు. “చేప ఇలా ప్రవర్తించడానికి అసలు కారణం ఏంటో మాకు అర్థంకాలేదు. ఏమైై ఉంటుందా అని ఆలోచించాం.. సందర్శకులు లేక ఒంటరితనంగా భావిస్తుందేమోనని సిబ్బంది ఒకరు అంటే ముందు పట్టించుకోలేదు.. కారణం అది కాకపోవచ్చని అనిపించింది. కానీ ఎందుకైనా మంచిదని సిబ్బంది యూనిఫామ్‌లను అక్వేరియం దగ్గరగా వేలాడదీశాం.. బయట మనుషుల కటౌట్‌లు ఉంచాం.. ఆశ్చర్యకరంగా ఆ మర్నాడు నుంచి సన్‌ఫిష్ ప్రవర్తనలో మార్పు కనిపించింది.. అది మళ్లీ హుషారుగా ఈదుతోంది.. నిజంగా మాకు కూడా ఇది నమ్మశక్యంగా లేదు’ అని అక్వేరియం నిర్వాహకులు ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. హఠాత్తుగా మనుషులు కనిపించకపోవడం, నిర్మాణ పనుల కారణంగా పెద్ద శబ్దాలు విసుగుపుట్టించి.. దిగులతో అనారోగ్యానికి గురైందని తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే, జపాన్ అక్వేరియంలో ఇలాంటి ఘటన జరగడం ఇదే మొదటిసారి కాదు. కరోనా వైరస్ వ్యాప్తి సమయంలోనూ టోక్యోలోని సుమిదా అక్వేరియంలో చేపలు ఇలాగే ప్రవర్తించాయి. కోవిడ్ కారణంగా సందర్శకులపై నిషేధం విధించారు.

మనుషులు రాకపోవడంతో అక్వేరియంలోని గార్డెన్ ఈల్స్ చేపలు అందులో ఇసుక కింద నుంచి బయటకు రాలేదు. దీనిని గమనించి నిర్వాహకులు.. ట్యాంక్‌కు ఎదురుగా టాబ్‌లను ఏర్పాటు చేసి, ఫేస్‌టైమ్ యాప్‌లో ఈల్స్‌కు వీడియో కాల్స్ చేయాలని సందర్శకులను కోరారు. కొద్ది రోజుల తర్వాత ఆ చేపలు బయటకు వచ్చి ఈదడం మొదలుపెట్టాయి.

# ఏఐ ప్రాజెక్ట్‌ను ఆవిష్కరించిన డొనాల్డ్ ట్రంప్

టెక్ దిగ్గజాలు ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్తంగా ‘స్టార్‌గేట్’పేరుతో చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ ప్రాజెక్టును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ట్రంప్ సమర్థించడంపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తీవ్రంగా స్పందించారు. ఈ కంపెనీ 500 బిలియన్ డాలర్ల పెట్టుబడుల పెడుతుందని ట్రంప్ చేసి ప్రకటనపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అంతమొత్తం వాళ్ల దగ్గర లేదన్న ఆయన.. సాఫ్ట్ బ్యాంకు మొత్తం విలువ 10 బిలియన్ డాలర్ల కంటే తక్కువని పేర్కొన్నారు. ఈ మేరకు మస్క్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ మెగా ప్రాజెక్ట్ పట్ల ఆయన ఒకింత అసహనంగా ఉన్నట్టు ట్వీట్ సూచిస్తోంది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు మస్క్ మద్దతుగా నిలిచి.. ఆయన విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌ను ట్రంప్ ప్రశంసించడంపై ఆయన అసహనం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన 24 గంటల్లోనే వైట్‌హౌస్‌లో ట్రంప్ ఈ ప్రాజెక్ట్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏఐ సాయంతో ప్రాణాంతక క్యాన్సర్‌ను కూడా నయం చేసే వ్యాక్సిన్‌ను 48 గంటల్లోనే తయారుచేయవచ్చని దిగ్గజ కంపెనీలు అంటున్నాయి. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్, ఒరాకిల్ సీఈఓ ల్యారీ ఎల్లిసన్, సాఫ్ట్‌బ్యాంక్ సీఈఓ మసయోషి సన్ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా టెక్సాస్‌లోని అతిపెద్ద డేటా సెంటర్ల సాయంతో కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణలకు సిద్ధమవుతున్నాయి. ఇందుకోసం టెక్సాస్‌లో 10 డేటా సెంటర్లను ఇప్పటికే నిర్మించారు. త్వరలోనే ఈ సంఖ్యను 20కి పెంచనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా అమెరికాలో లక్షలాది ఉద్యోగాల సృష్టించవచ్చని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ తెలిపారు. ఏఐ సాయంతో క్యాన్సర్ త్వరగా గుర్తించడంతో పాటు నయం చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. అయితే, ఈ ప్రకటనపై ఎలాన్ మస్క్ విమర్శలు గుప్పించారు. వచ్చే నాలుగేళ్లలో స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నామని, తక్షణమే 100 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నామని ఓపెన్ ఏఐ ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌కు మస్క్ రిప్లయ్ ఇస్తూ.. “అంత మొత్తం వాళ్ల దగ్గర లేదు.. సాఫ్ట్ బ్యాంకు మొత్తం విలువ 10 బిలియన్ డాలర్ల కంటే తక్కువ.. దీనిపై నాకు పూర్తి సమాచారం ఉంది”

అని అన్నారు. శామ్ అల్ట్‌మన్, ఎలాన్ మస్క్ కలిసి ఓపెన్‌ఐఏ సంస్థను 2015లో ప్రారంభించారు. అయితే, విభేధాలతో 2018లో మస్క్ బయటకు వచ్చారు. ఇటీవల తరుచూ ఓపెన్‌ఏఐపై మస్క్ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఆ సంస్థలో నాలుగేళ్ల పరిశోధకుడిగా పనిచేసి భారతీయ అమెరికన్ సుచీర్ బాలాజీ అనుమానాస్పద మృతిపై కూడా మస్క్ స్పందించారు. దీని వెనుక ఓపెన్‌ఏఐ పాత్ర ఉందని అనుమానాలు వ్యక్తం చేశారు.

# 18 వేల మంది భారతీయులను వెనక్కి తీసుకురాబోతున్న ఇండియా



అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా ఇటీవలే పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మొదటి రోజు నుంచి అనేక నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటూ.. కఠినంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా ఫస్ట్ నినాదంతో.. తమ దేశంలో ఉంటున్న అక్రమ వలసదారులను తిరిగి వారి దేశాలకు పంపించేందుకు అనేక చర్యలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న భారత్.. ముందస్తు చర్యల్లో భాగంగా అమెరికాలో అక్రమంగా నివసిస్తోన్న 18 వేల మంది భారతీయులను తిరిగి ఇండియా తీసుకు వచ్చేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం. రెండ్రోజుల క్రితమే అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. తమ దేశంలో ఉన్న అక్రమ వలసదారులను తిరిగి వారి దేశాలకు పంపించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. ముఖ్యంగా మెక్సికో, కెనడా నుంచి ఎక్కువ మంది తమ దేశంలోకి అక్రమంగా వలస వచ్చారని చెబుతూనే.. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఆ రెండు దేశాలపై 25 శాతం సుంకాలు విధించాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈక్రమంలోనే భారత్ ముందుస్తు చర్యలు తీసుకుంటోంది. అమెరికాతో సత్సంబంధాలను కల్గిన ఇండియా.. వాటిని కొనసాగించాలని భావిస్తోంది. ముఖ్యంగా ట్రంప్ పరిపాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధం అయింది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు సరైన పత్రాలు లేకుండా దాదాపు 18 వేల మంది అమెరికాలో ఉన్నట్లు కేంద్రం గుర్తించింది.

# 11 కోట్ల ఇన్వెస్టర్లు

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో (ఎన్ఎసఈ) నమోదైన ఇన్వెస్టర్ల సంఖ్య 11 కోట్ల మైలురాయిని దాటింది. ఎన్ఎస్ఈ బుధవారం ఈ విషయం ప్రకటించింది. గడిచిన 5 నెలల్లోనే ఇన్వెస్టర్ల సంఖ్య కోటి మేర పెరిగిందని ఎక్స్ఛేంజ్ తెలిపింది. గత ఐదేళ్లలో 3.6 రెట్లు పెరిగారు. 1994లో కార్యకలాపాలు ప్రారంభించిన ఎన్ఎసఈకి కోటి మంది ఇన్వెస్టర్ల మైలురాయిని చేరుకునేందుకు 14 ఏళ్లు పట్టింది. ఆ తర్వాత ఏడేళ్లలోనే ఇన్వెస్టర్లు 2 కోట్లకు పెరిగారు. ఆ తర్వాత 3.5 ఏళ్లలోనే 3 కోట్లకు, ఆపై ఏడాది కాలంలోనే 4 కోట్లకు చేరారని ఎక్స్ఛేంజ్ వెల్లడించింది. అప్పటి నుంచి ఇన్వెస్టర్ల సంఖ్య 6-7 నెలలకు కోటి చొప్పున పెరుగుతూ వచ్చిందని తెలిపింది.

# దావోస్ ధమాకా!

వీటితో 49,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఇది ‘బ్రాండ్ తెలంగాణ’ సాధించిన అద్భుతమైన విజయం” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. దావోస్‌లోనే గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ కంపెనీలు ఎంత ఆసక్తిగా ఉన్నాయో వీటినిబట్టి అంచనా వేయవచ్చని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఒప్పందాలు సాధించడానికి శ్రమించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, యువతకు ఉద్యోగాల కల్పన కోసం చేసిన ఈ పర్యటన ఎంతో సంతృప్తిని కలిగించిందని చెప్పారు. గత ప్రభుత్వంలా కేవలం ఒప్పందాలు కుదుర్చుకోవడం వరకే తాము పరిమితం కాబోమని, కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కార్యరూపం దాల్చేంతవరకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాగా వారం రోజులుగా సింగపూర్, దావోస్ పర్యటనల్లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం రాష్ట్రానికి తిరిగి పయనమైంది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ చేరుకోనుంది. కాగా, తెలంగాణ బృందం చివరి రోజు గురువారం అనేక అంతర్జాతీయ కంపెనీలతో భారీ ఒప్పందాలు కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో ఈ పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెజాన్ ఇప్పటికే నగరంలో మూడు డేటా సెంటర్లను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి. విస్తరణలో భాగంగా మరిన్ని నెలకొల్పనుంది. దావోస్ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంఖే భేటీ అయ్యారు. దాదాపు రూ.60,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలను వివరించారు. హైదరాబాద్‌లోని తమ అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్లను పెద్ద ఎత్తున విస్తరిస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన భూమిని కేటాయించాలని అభ్యర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించింది. ఈ ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో డేటా సెంటర్ల కేంద్రంగా తిరుగులేని గుర్తింపు సాధిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాగా, తెలంగాణలో 2030 నాటికి 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులను పెడతామని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇప్పటికే ప్రకటించింది.

# అందరి లెక్కా తేలుస్తాం...

**ఆ భూమిలో పెట్రోల్ బంకు ఉంది. అయినా దానికి రైతుబంధు ఇచ్చారు! ఫంక్షన్ హాల్ ఉన్న భూమికీ రైతుబంధు అందింది!! కొండలు.. గుట్టలు.. చెరువులు.. లేఅవుట్లు.. ఇలా సాగుతో సంబంధంలేని భూములెన్నింటికో గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో రైతు బంధు అందిన తీరు అధికారుల సర్వేలో బయటపడుతోంది!! ఈ నెల 17 దాకా జరిగిన సర్వేలో అలాంటి భూములు రెండు లక్షల ఎకరాల దాకా ఉన్నట్టు తేలింది. గ్రామ సభలు ముగిసిన తర్వాత మళ్లీ సర్వే మొదలుపెట్టి భూములన్నిటి లెక్కా పక్కాగా వెలికితీస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.**

హైదరాబాద్, రంగారెడ్డి, జనవరి 23: సాగుకు యోగ్యమైన భూమి కానప్పటికీ.. రైతుబంధు అందుకున్న భూముల లెక్కలను అధికారులు పక్కాగా సేకరిస్తున్నారు. సర్వే నంబర్లవారీగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి, గతంలో రైతు బంధు పథకం కింద అర్హత పొందిన భూమి నిజంగా వ్యవసాయ యోగ్యమా కాదా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకూ 33 జిల్లాల పరిధిలో సాగుకు యోగ్యం కాని భూములను దాదాపు రెండు లక్షల ఎకరాల దాకా గుర్తించిన అధికారులు.. వాటికి సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపుతున్నారు. ఇదంతా ఈ నెల 17వ తేదీ వరకూ తేలిన లెక్క. ఆ తర్వాత గ్రామసభలు ప్రారంభం కావడంతో భూముల సర్వేకు కొంత బ్రేక్ పడింది. శుక్రవారంతో గ్రామసభలు ముగియనుండటంతో.. మిగిలిన గ్రామాల్లో కూడా సాగుకు యోగ్యం కాని భూముల లెక్క తియ్యనున్నారు. ఇప్పటిదాకా అందిన లెక్కల ప్రకారం.. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే సాగుకు యోగ్యం కాని దాదాపు 76 వేల ఎకరాల భూమికి రైతు బంధు అందినట్టు అధికారుల విచారణలో తేలింది. ఇందులో ఎక్కువ భూములు హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లోనే ఉన్నాయి. రంగారెడ్డిజిల్లాలో అత్యధికంగా 54,200 ఎకరాలు., మేడ్చల్ జిల్లాలో 14300 ఎకరాలు.. వికారాబాద్‌లో 7500 ఎకరాల మేర భూములు సాగుకు యోగ్యం కానివని తేల్చారు. మేడ్చల్ జిల్లాలో మొత్తం భూముల్లో 18.33 శాతం భూములను అర్హత లేని భూములుగా గుర్తించడం గమనార్హం. ఒక్క ఘట్‌కేసర్ మండలంలో 4222 ఎకరాలను ఇలా గుర్తించారు. అలాగే.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్‌లో 173 గ్రామ పంచాయతీల్లో.. 1349.19 ఎకరాలు సాగుకు యోగ్యం కాని భూములు ఉన్నట్లు తేలింది. జనవరి 26న రైతు భరోసా పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్న సర్కారు.. ఆలోగా అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశించిన నేపథ్యంలో అధికారులు ఈ వ్యవసాయేతర భూములన్నింటినీ జాబితా నుంచి తొలగిస్తున్నారు. అర్హత లేని భూములకు కూడా రైతుబంధు పొందుతున్నవారు.. ఇప్పుడు విచారణకు వస్తున్న రెవెన్యూ అధికారులను ఆ పథకం నుంచి తమ భూములను తొలగించ వద్దని, రైతు భరోసా కూడా అందేలా చూడాలని ప్రాధేయపడుతున్నారు. రూ.కోట్ల విలువ జేసే భూముల్లో ఒకపక్క వాణిజ్య కార్యకాలాపాలు నిర్వహిస్తూనే.. రైతు భరోసా ద్వారా ప్రభుత్వం అందించనున్న రూ.12 వేల కోసం అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. అయితే.. అధికారులు మాత్రం వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను రైతు భరోసా జాబితాలో పెట్టేందుకు ససేమిరా అంటున్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో.. ముఖ్యంగా నగర శివార్లలో గత కొన్నేళ్లుగా కాలనీల్లోని భూములు, వెంచర్లు, కోళ్లఫారాలు, క్రికెట్ గ్రౌండ్లు, ఫంక్షన్ హాళ్లు, పరిశ్రమలు ఉన్న భూములకు సైతం రైతుబంధు కింద రూ.కోట్లు చెల్లిస్తున్నారు. అప్పట్లో భూములు కొనుగోలు చేసి వెంచర్లు వేసిన వారు మ్యుటేషన్ చేయించుకోకపోవడంతో పలు చోట్ల పాత రైతుల పేర్లే రికార్డుల్లో కొనసాగుతున్నాయి. ఆయా భూముల్లో కాలనీలు ఏర్పాటై పెద్దఎత్తున భవన నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ ధరణి వచ్చిన తరువాత మ్యుటేషన్ లేని భూములకు కొత్త పాస్‌బుక్‌లు జారీ అయ్యాయి. ఇలాంటి వారందరి ఖాతాల్లో రైతుబంధు డబ్బు జమవుతోంది. ఇక బీడు భూముల సంగతి సరేసరి. ఇలాంటి వాటిని గతంలో ‘ఆంధ్రజ్యోతి’ వెలికి తీసి ప్రత్యేక కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఔటర్ రింగురోడ్డు, జాతీయ రహదారులకు కొన్నేళ్ల కిందట సేకరించిన భూములకు సైతం రైతుబంధు ఇస్తున్న విషయం వెలుగులోకి తీసుకురావడంతో ప్రభుత్వం వీటన్నింటిపైనా విచారణకు ఆదేశించింది.

# నేటి నుంచి నిరంతర మంచినీటి సరఫరా

హౌసింగ్‌బోర్డు కాలనీలో హెచ్‌డీపీ డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేశారు. కాలనీలోని 4,055 ఇళ్లకు ఒకొక్కరికి ప్రతిరోజు 150 లీటర్ల చొప్పున నీటిని నల్లా నీటిని అందించేందుకు ఇంటింటికి పైపులైన్లు వేశారు. ప్రజలు నివాసముంటున్న 3,500 ఇళ్లకు మీటర్లను బిగించారు. 20 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న రెండు రిజర్వాయర్లను నిర్మించారు. కాలనీ మొత్తాన్ని నాలుగు డీఎంఏ (డైరెక్టర్ మానిటరింగ్ అథార్టీ)లుగా విభజించి వాటిని రిజర్వాయర్‌తో అనుసంధానం చేసి ఆటోమెటిక్ ఆన్ ఆఫ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. నీటి వాడకాన్ని బట్టి నల్లా బిల్లులను వసూలు చేసేందుకు రిజర్వాయర్‌లోనే ఎవరు ఎంత నీటిని వాడుకున్నారనేది ఆన్‌లైన్‌లోనే తెలుసుకునే విధంగా చర్యలు చేపట్టారు. అవసరమైనపుడు కాలనీ మొత్తానికి నీటి సరఫరాను నిలివేయడం, లేదా ఒక్కో డీఎంఏకు నిలిపివేయడం లేదా సరఫరా చేసే విధంగా ఆటోమెటిక్ యంత్రాలను అమర్చారు. పైపులైన్లు లీకేజీలు కాకుండా, నీరు కలుషితం, వృథాగా పోకుండా చర్యలు తీసకుఉన్నారు. శుక్రవారం నుంచి హౌసింగ్‌బోర్డుకాలనీలోని మూడు డీఎంఏల పరిధిలోని 2,200 నల్లాల ద్వారా 24 గంటలపాటు నిరంతర నీటిని సరఫరా చేసి, ఆ తర్వాత మరో డిఎంఏ పరిధిలోనూ నీటిని సరఫరా చేయనున్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలి మేయర్ యాదగిరి సునీల్‌రావు నిరంతరం మంచినీటి సరఫరాకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉంది. రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ 3,500 కనెక్షన్లకు 24 గంటలపాటు నిరంత రాయంగా నల్లానీటిని ఇచ్చే నగరం లేదు. హౌసింగ్‌బోర్డు కాలనీలో ప్రయోగాత్మకంగా ఈ పథకాన్ని శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నాం. ప్రజలు ఇకపై నీటిని నిలువ చేసుకోకుండా ఎప్పటికప్పుడు నల్లా తిప్పి నీటిని వాడుకోవచ్చు. నీటిని పొదుపుగా వాడుకుంటే నల్లా బిల్లు తక్కువగా వస్తుంది. నగరపాలక సంస్థకూ ఖర్చు ఆదా అవుతుంది. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలి. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రులు మోహన్‌లాల్ ఖట్టర్, బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి 1 గంట వరకు అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, మల్టీపర్పస్ పార్కును ప్రారంభిస్తారు. అనంతరం హౌసింగ్‌బోర్డుకాలనీలో నిరంతర నల్లానీటి సరఫరా, కుమార్‌వాడీ పాఠశాలలో ఈ క్లాస్ రూమ్స్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు పాల్గొని హైదరాబాద్‌కు బయలు దేరి వెళ్తారు.

# బాలికలకు ఆదరణేదీ...?

- నేడు జాతీయ బాలికల దినోత్సవం

2025 సంవత్సరానికి ఎంపవరింగ్ గర్ల్స్ ఫర్ ఏ బ్రైట్ ఫ్యూఛర్(ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తివంతం చేద్దాం...)అనే థీమ్‌ను ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలు కార్యక్రమాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. గంభీరావుపేట మండలం నర్మాలలో వంద రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మహిళలు, బాలికల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం మహిళలకు ఉన్న అవకాశాలు, చట్టాలపై అవగాహన కల్పించనున్నారు. బిడ్డ జన్మ తల్లికి పునర్జన్మ.. తల్లి అనిపించుకోవడానికి ప్రాణాలను సైతం లెక్కచేయదు. మాతృత్వం ఒక మహత్తరమైన అనుభూతిగా భావిస్తారు. మనకు జన్మనిచ్చే అమ్మరూపమే ఆపదలో పడుతోంది. బాలిక లోకం అయోమయంలో చిక్కింది. మహిళలు పురుషులతో సమానమే అని చట్టాలు, పాలకులు చెబుతున్నా గర్భంలోనే ఆడపిల్ల అని తెలవగానే సాక్ష్యాలు లేకుండా హత్యలకు గురవుతున్నారు. కాగితాలకే చట్టం పరిమితమైపోయింది. ఒకప్పుడు ఆడపిల్ల అంటే తమ ఇంటి మహాలక్ష్మిగా భావించేవారు. ఇప్పుడు మగపిల్లాడే వంశోద్ధారకుడని భావించి, ఆడపిల్ల అక్కరలేదన్నట్లుగా భ్రమల్లో పడిపోయారు. బాలికల మనుగడలో భద్రత లేకుండా పోయింది. ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు, పథకాలు, వారి దరిచేరడం లేదు. బాలికలు చదువుల్లో ముందు వరుసలో నిలుస్తున్నా ఉన్నత చదువులకు మాత్రం తక్కువ సంఖ్యలోనే వెళ్తున్నారు. రాజకీయంగా, వ్యాపారరంగాల్లో, ఉన్నత ఉద్యోగాల్లో మహిళలు రాణిస్తున్నారు. కానీ ఇంకా వంటింటికి పరిమితం చేయాలనే ఆలోచనలోంచి తల్లిదండ్రులు, తోడుగా ఉండే భర్త సైతం బయట పడడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో, గిరిజన తండాల్లో బాలికలు తీవ్ర వివక్షతకు గురవుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాలికలు, మహిళలపై అనేక సంఘటనలు జరుగుతున్నాయి. చిన్నారులని చూడకుండా బాలికలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు, మిస్సింగ్‌లు తప్పడం లేదు. సైబర్ నేరాల్లో సైతం బాలికలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో బాలికలపై అఘాయిత్యాల సంఘటనల్లో 2024 డిసెంబరు వరకు 47 మందిపై పోక్సో కేసులు నమోదు చేశారు. 2023లో 38 కేసులు, 2022లో 60 కేసులు నమోదయ్యాయి. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలపై అడ్డుకట్ట వేసే విధంగా ఏర్పాటు చేసిన షీటీమ్ పోలీసులు బస్టాండ్‌లు, మహిళలు పనిచేసే ప్రాంతాల్లో పోకిరీలపై నిరంతరం నిఘా పెట్టారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. 2023 సంవత్సరంలో 269 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆకస్మికంగా 542 ప్రాంతాలను విజిట్ చేసి, 24 కేసులు నమోదు చేశారు. 2024 సంవత్సరంలో 415 అవగాహన కార్యాక్రమాలు, 305 ఆకస్మిక విజిట్‌లు నిర్వహించి 52 మందిని పట్టుకున్నారు. 44 కేసులు నమోదు చేశారు. 2022లో 346 కేసులు నమోదు కాగా, గత సంవత్సరం 282 కేసులు నమోదు చేశారు. జిల్లాలో వరకట్న వేధింపుల్లో 2023లో 250 కేసులు నవోదు కాగా, గత సంవత్సరం 214 కేసులు నమోదయ్యాయి.ప్రజల్లో అవగాహన పెంచినా పుత్తడి బొమ్మలకు పుస్తెల భారం తప్పడం లేదు. చదువుకునే వయస్సులో బాలికలకు వివాహాలు చేస్తూ బాధ్యతల బరువును అప్పగిస్తున్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం–2006 ఉన్నా గుట్టుచప్పుడు కాకుండా జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ ద్వారా 2022 వరకు 50 బాల్య వివాహాలను అడ్డుకున్నారు. రోజురోజుకు బాల్య వివాహాలు పెరుగుతూనే ఉన్నాయి. 2017లో రెండు వివాహాలు, 2018లో ఏడు, 2019లో 11 వివాహాలు, 2020లో 11 వివాహాలు, 2021లో 7 వివాహాలు, 2022లో 12 వివాహాలు, 2023లో 13వివాహాలు, 2024లో 7 బాల్య వివాహాలను నిలిపివేసి అవగాహన కల్పించారు. మరోవైపు భ్రూణహత్యలు కూడా అగడం లేదు. బాలికల నిష్పత్తి తగ్గిపోతున్నా డయాగ్నోస్టిక్ కేంద్రాలపై నిఘా ఉన్నా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తూ బడి బయట ఉండి బాలకార్మికులుగా, భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్న వారిని రెస్క్యూ చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017 నుంచి 2025 జనవరి వరకు 656 మందికి చేయూతను అందించగా జిల్లాలో బాల రక్షక్ వాహనాన్ని ఏర్పాటు చేసి నిత్యం సేవలు అందిస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాలికలు, మహిళ రక్షణ కోసం మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు. మహిళలు, బాలికలకు భద్రత కోసం పోలీసులు అభయ యాప్‌ను రూపొందించారు. అభయ మై ట్యాక్సీ సేఫ్ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకవచ్చి జిల్లాలో 4 వేల ఆటోలకు అనుసంధానం చేశారు. బస్సులో భరోసా కార్యక్రమంతో సీసీ కెమెరాలను అమర్చారు. మరోవైపు కళాశాలల్లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఆపరేషన్ జ్వాల కార్యక్రమాలను అందించారు. పోలీస్ అక్క కార్యక్రమాన్ని వినూత్నంగా రూపొందించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళా పోలీస్ కానిస్టేబుల్‌ను ఎంపిక చేసి పాఠశాలలు, కళాశాలను తరచూ సందర్శిస్తూ మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ వారితో అనుసంధానం అయ్యే విధంగా చర్యలు చేపట్టారు. అంతే కాకుండా స్వచ్ఛంధ సంస్థలు, విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 5,52,037 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 2,74,109 మంది, మహిళలు 2,77,928 మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పురుషులు 2,15,791 మంది, మహిళలు 2,19,354 మంది, పట్టణ ప్రాంతాల్లో పురుషులు 58,318 మంది, మహిళలు 58,574 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 3,819 మంది ఎక్కువగా ఉన్నారు. బాలికల నిష్పత్తిలో మాత్రం తేడా ఉంది. 6 సంవత్సరాలలోపు పిల్లల జనాభా 48,751 మంది ఉండగా బాలురు 25,099 మంది, బాలికలు 23,652 మంది ఉన్నారు. ఇందులో 1,449 మంది బాలికలు తక్కువగా ఉన్నారు. నిష్పత్తిలో వెయ్యి మంది బాలురకు 942 మంది బాలికలు ఉన్నారు. పాఠశాలలో చదువుతున్న వారు ప్రస్తుతం 37,754 మంది ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఒక థీమ్‌ను ప్రకటించి బాలికలు, మహిళల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంవత్సరం ఎంపవరింగ్ గర్ల్స్ ఫర్ ఏ బ్రైట్ ఫ్యూఛర్ థీమ్‌ను ఇచ్చారు. దీంతో పాటు వంద రోజుల పాటు బాలికలు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నాం. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న బాలికలు, మహిళలను గుర్తించి ప్రోత్సహిస్తాం. విద్యా సంస్థలు, మహిళలు పనిచేసే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తాం.

# కిడ్నీ మార్పిడి జరిగిందెక్కడ?

దిల్‌సుఖ్‌నగర్, జనవరి 23: అలకనంద ఆస్పత్రి కిడ్నీ రాకెట్ వ్యవహారంలో మూత్రపిండాల మార్పిడికి శస్త్రచికిత్సలు జరిగిందెక్కడ? దాతల నుంచి కిడ్నీలను తీసుకున్న చోటే.. స్వీకర్తలకు వాటిని అమర్చారా? మరో ఆస్పత్రిలో సర్జరీలు చేసి, రోగుల తదనంతర చికిత్సలకు అలకనంద ఆస్పత్రికి తరలించారా? ఈ ప్రశ్నల చిక్కుముళ్లను విప్పేందుకు ఉస్మానియా ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ నేతృత్వంలో ఏర్పాటైన విచారణ కమిటీ కసరత్తు చేస్తోంది. భారతీయ చట్టాలు.. ముఖ్యంగా అవయవమార్పిడి చట్టంపై అవగాహన ఉండే దేశీయ వైద్యులకు.. ఈ తరహా దందాల్లో పాలుపంచుకుంటే.. భారత వైద్య మండలి(ఎంసీఐ) లైసెన్సును రద్దు చేస్తుందని తెలుసు. ఈ నేపథ్యంలో కమిటీ విదేశీ వైద్యుల వ్యవహారంపై దృష్టిసారించింది. ఈ అనుమానాలకు బలం చేకూర్చేలా అలకనంద ఆస్పత్రి వెబ్‌సైట్‌లో యజమానుల వివరాలు ఉండడంతో.. కమిటీ ఈ అంశంపై ఫోకస్ చేస్తోంది.

### రష్యా, ఉక్రెయిన్ వైద్యులు

అలకనంద కిడ్నీరాకెట్‌కు రష్యా, ఉక్రెయిన్‌తో సంబంధాలున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్పత్రి యజమాని డాక్టర్ సుమంత్ రష్యాలో ఎంబీబీఎస్ చేశారు. అక్కడి యూరాలజిస్టులతో తనకున్న సంబంధాలతో.. వారిని ఇక్కడికి పిలిపించి మూత్రపిండాల మార్పిడి సర్జరీలు చేయిస్తున్నట్లు తెలిసింది. అలకనంద వెబ్‌సైట్‌లో డాక్టర్ సుమంత్‌తోపాటు.. ముగ్గురు విదేశీ వైద్యులను ‘హెడ్ ఆఫ్ అలకనంద ఆస్పత్రి’గా పేర్కొన్నారు. ఆ ముగ్గురు విదేశీ వైద్యులు నిజంగానే ఆస్పత్రిలో భాగస్వాములా? లేక.. సుమంత్ వారి ఫొటోలను అలా వాడుకున్నారా? అనేది ఇంకా తేలాల్సి ఉంది. ఒకవేళ వారు నిజంగానే ఆస్పత్రి భాగస్వాములైతే.. భారత్‌లో సర్జరీలు చేస్తున్నారా? అందుకు ఎంసీఐ లైసెన్సు తీసుకున్నారా? అనేవి ప్రస్తుతానికి మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా ఉన్నాయి. రష్యా, ఉక్రెయిన్‌కు చెందిన వైద్యులను రప్పించి, వారితో సర్జరీలు చేయిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్నేళ్ల క్రితం నల్లగొండ కేంద్రంగా వెలుగులోకి వచ్చిన కిడ్నీ రాకెట్‌లోనూ.. దాతలు, స్వీకర్తలను తమిళనాడు, కర్ణాటక మీదుగా శ్రీలంకకు తరలించి, అక్కడ మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించిన విషయం తెలిసిందే..! ఈ కేసులోనూ విదేశీ లింకులున్నట్లు కమిటీ భావిస్తోంది.

### సర్జరీలు జరిగిందెక్కడ?

అలకనంద ఆస్పత్రికి తొమ్మిది పడకలకే అనుమతి ఉంది. ఆ ఆస్పత్రిలో చిన్నపాటి ప్లాస్టిక్ సర్జరీలు, సాధారణ శస్త్రచికిత్సలు చేసేందుకు అనువైన ఆపరేషన్ థియేటర్ మాత్రమే ఉంది. అలాంటి చోట అవయవమార్పిడి నిర్వహించడం సాధ్యం కాదని యూరాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. “ఇలాంటి సర్జరీలకు అడ్వాన్స్‌డ్ మాడ్యులర్ థియేటర్ సెటప్ ఉండాలి. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల సమయంలో ఇద్దరు యూరాలజిస్టులతోపాటు.. సహాయకుడిగా నెఫ్రాలజిస్టు, అనస్థీషియా నిపుణుడు/బృందం, జనరల్ ఫిజిషియన్, వాస్కులర్ సర్జన్, అత్యుత్తమ శిక్షణ పొందిన హెడ్ నర్స్, నర్సుల బృందం, అవసరాన్ని బట్టి కార్డియాలజిస్ట్ అవసరం ఉంటుంది” అని వివరిస్తున్నారు. దీంతో.. అలకనందలో మూత్రపిండాల మార్పిడికి అవకాశాల్లేవని స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో వేరే ఆస్పత్రిలో సర్జరీలు చేసి, శస్త్రచికిత్స తదనంతర పర్యవేక్షణకు కిడ్నీ దాతలు, స్వీకర్తలను అలకనందకు తరలిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సర్జరీలు ఎక్కడ జరిగాయన్న విషయం తెలియాలంటే.. ప్రధాన నిందితుడు సుమంత్ నోరు విప్పాల్సిందేనని కమిటీ, పోలీసు వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు

హైదరాబాద్/ఇబ్రహీంపట్నం/ఆదిభట్ల, జనవరి 23 : రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందజేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. మొత్తం కోటి కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందజేస్తామని ప్రకటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్తగా ఒక్క కార్డు మంజూరు చేయలేదని, ఇప్పుడు పనిగట్టుకుని ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని ఆయన కోరారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. గురువారం రంగారెడ్డి జిల్లాలో ఆదిభట్ల– మంగల్‌పల్లి మధ్య రూ.25 కోట్లతో నిర్మించనున్న నాలుగు లేన్ల రహదారికి మంత్రి కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు. కోహెడ రెవెన్యూలో 200 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని చెప్పారు. విజయవాడ ప్రధాన రహదారి పెద్ద అంబర్‌పేట్ నుంచి కోహెడ మీదుగా నాగార్జునసాగర్ ప్రధాన రహదారికి కలిపే లింకు రోడ్డును రూ.96 కోట్లతో డబుల్ రోడ్డుగా విస్తరించనున్నట్లు తెలిపారు. మున్ముందు ఆదిభట్ల ప్రాంతం మరో కోకాపేట్, ఫైనాన్షియల్ జిల్లాగా మారనుందని చెప్పారు. డిండి ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం అవుతుందని, ఈ పథకానికి రూ.6,190 కోట్లను కేటాయించిన సీఎంకు కృతజ్ఞతలు చెప్పారు.

## ఛత్తీస్ ఘడ్ లో సైన్యాన్ని ఉపసంహరించాలి



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ చేతులలో కీలుబొమ్మగా మారిపోయిందనీ, ఈ దేశ సంపదలను కార్పొరేట్ కంపెనీలకు అప్ప చెప్పడానికి, అటవీ ప్రాంతం నుండి ఆదివాసీలను ఏరి వేస్తున్నారని విమర్శించారు. భారత సైన్యం సొంతప్రజల పైనే బాంబులతో, అత్యాధునిక ఆయుధాలతో యుద్ధం చేస్తూ వుందని, మావోయిస్టుల, ఆదివాసీల ఏరివేత కొరకు ‘ ఆపరేషన్ కగార్ ‘ పేరిట యుద్ధం చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దుర్మార్గమని, తక్షణమే సైన్యాన్ని ఉపసంహరించాలనీ పిలుపునిచ్చారు. కార్పొరేట్ల దోపిడీ నుండి ప్రజల దృష్టిని మరలించడానికి, మతాన్ని వాడుకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈనాటి విలేఖరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం నాయకులు అల్లాబకాష్, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, ప్రజా అభ్యుదయ సంస్థ నాయకులు శ్రీనివాస రావు, రాయలసీమ విద్యా వంతుల కో కన్వీనర్ విజయ భాస్కర రెడ్డి, జన విజ్ఞాన వేదిక బాధ్యులు శేఖర్, డి టి ఎఫ్ రత్నం ఏసేపు, కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు సుబ్బారాయుడు గారలు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్!

- **ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్**
- **నేడు, రేపు నల్లబ్యాడ్జీలతో నిరసన**

హైదరాబాద్, జనవరి 23: తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆర్టీసీ పరిరక్షణ, ఇతర సమస్యల పరిష్కారంపై కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఆర్టీసీలో విద్యుత్ బస్సుల్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ శుక్ర, శనివారం కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసనకు దిగుతున్నారు. అప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే ఆర్టీసీ యాజమాన్యానికి సోమవారం సమ్మె నోటీసులను ఇచ్చేందుకు ఆర్టీసీ జేఏసీ సన్నద్ధమవుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడంపై కార్మికులు అసంతృప్తిగా ఉన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలపై కూడా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని వారు తప్పుపడుతున్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు ఇటీవల కాలంలో ఆర్టీసీలో విద్యుత్ బస్సుల కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు డిపోలను విద్యుత్ బస్సులు సమకూరుస్తున్న సంస్థలకే అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. దీని వల్ల ఆర్టీసీ కార్మికుల్ని ఇతర డిపోలకు మారుస్తున్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు పనిభారం పెరిగిందని జేఏసీ నేతలు చెబుతున్నారు. పనిభారం, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సమ్మె తప్ప మరో మార్గం కనిపించడం లేదని జేఏసీ నేతలు వెల్లడించారు. ఆర్టీసీ ఎండీకి సోమవారం మధ్యాహ్నం సమ్మె నోటీసులు ఇవ్వనున్న నేతలు సానుకూల నిర్ణయం రాకపోతే మార్చి మొదటి వారం నుంచి సమ్మెలోకి వెళ్లాలని భావిస్తున్నారు. “ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఈవీ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి. ప్రభుత్వానికి ఆర్టీసీపై ప్రేమ ఉంటే 5 వేల కోట్లు కేటాయించాలి. ఈవీ బస్సుల్ని స్వాగతిస్తున్నాం.. కానీ ప్రైవేటు సంస్థలకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఇవే అంశాలపై సోమవారం సమ్మె నోటీసు ఇస్తున్నాం” అని జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. కాగా, కార్మికుల సమస్యలపై చర్చలు జరుపుతామని, ఆర్టీసీని ప్రైవేటు పరం చేయబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదివరకే స్పష్టం చేశారు.

# కాగ్నిజెంట్ వస్తోంది!

అమరావతి, జనవరి 23: రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సిద్ధంగా ఉందని, త్వరలోనే ఆ కంపెనీ నుంచి శుభవార్త వస్తుందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవవనరుల శాఖల మంత్రి లోకేశ్ ప్రకటించారు. గురువారం దావోస్‌లో ఆయన కాగ్నిజెంట్ సొల్యూషన్స్ సీఈవో ఎస్.రవికుమార్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న సానుకూలతలను వివరించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, రెన్యువబుల్ ఎనర్జీలో డీప్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కో–వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉందని.. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్–2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని సూచించారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివాటిలో అత్యున్నత నైపుణ్యం ఉన్న పనివారిని తయారుచేయడానికి తమ ప్రభుత్వంతో భాగస్వామి కావాలని కోరారు. రవికుమార్ స్పందిస్తూ.. కాగ్నిజెంట్‌లో పనిచేస్తున్న 80 వేల మంది ఉద్యోగులను టైర్–1 నగరాల నుంచి టైర్ –2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఏపీలోని టైర్–2 నగరాలపైనా దృష్టి సారించామని, తప్పకుండా రాష్ట్రానికి వస్తామని హామీ ఇచ్చారు. కాగా.. గురువారం లోకేశ్ జన్మదినం. ఆయన పుట్టిన రోజు వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున నిర్వహించుకుంటున్న సమయంలో ఆయన మాత్రం దావోస్‌లో రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే పనిలో నిమగ్నమయ్యారు. పుట్టిన రోజున కూడా ఉదయం నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీలు నిర్వహిస్తూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరించే కార్యక్రమంలో తలమునకలయ్యారు. ఆయన కృషిని ఇతర రాష్ట్రాల ప్రతినిధులు అభినందించారు.

# కేక్స్, బర్గర్స్ ఫుడ్ తీసుకుంటున్నారా?



ఆరోగ్యం ఆరోగ్యం చాలా విలువైనది. ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు పెద్దలు.. కాబట్టి ఎంత సంపాదించిన కాని మన ఆరోగ్యం కంటే ఆ సంపాదన ఎక్కువ కాదు. .ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు, వీలున్నంత వరకూ ఈ ఫుడ్ ని ఎవాయిడ్ చేయాలని అందరికీ తెలిసినా కూడా కొంత మంది పీజా, బర్గర్, కేక్స్ వంటి వాటిని తీసుకుంటూనే ఉంటారు. అయితే, రీసెంట్ ఒక స్టడీలో ప్రాసెస్డ్ ఫుడ్స్ లో ఉన్న ప్రిజర్వేటివ్స్, షుగర్ హార్ట్ డిసీజ్, అకాల మరణం వచ్చే రిస్క్ ని పెంచుతాయని తెలిసింది. అన్‌హెల్దీ ఫుడ్ తీసుకున్న వారిలో 15% క్యాలరీస్ వారు తీసుకున్న ఈ ఆహారం నుండే లభించాయి. అంటే 300 నుండి 1250 క్యాలరీలు ఇచ్చే ప్రాసెస్డ్ ఫుడ్. ఇది రెండు నుండి ఎనిమిది సర్వింగ్స్ హాట్ డాగ్స్, క్యాండీ బార్స్, సోడా వంటి వాటితో సమానం.ఈ క్యాటగిరీలో ఉన్న వారు, ఇంత కంటే తక్కువ ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకున్న వారితో పోలిస్తే, కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ వల్ల మరణించే రిస్క్ 58% ఎక్కువగా ఉంటుంది. అలాగే, స్ట్రోక్, లేదా ఇంకే ఇతర సెరిబ్రో వాస్క్యులర్ డిసీజ్ వల్ల ప్రాణాలు కోల్పోయే శాతం 52% ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఇంతకు ముందు జరిగిన పరిశోధన వల్ల అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ బాగా రుచిగా ఉంటాయనీ, ఆకలిని పెంచుతాయనీ తెలిసింది. ఫలితంగా అవసరమైన దాని కన్నా ఎక్కువ తినేస్తాం. అది బరువు పెరగడానికి దారి తీస్తుంది.

# వీటిని గుర్తుంచుకోండి

రోజంతా చిరాకు, అలసి పోయినట్లు అనిపిస్తుందా..? ఆఫీసుతో ఒత్తిడి.. కుటుంబ సమస్యల గురించి ఎల్లప్పుడూ ఆలోచన.. ఆర్థిక సమస్యలు.. చెప్పుకుంటూ పోతే అన్నీ కష్టాలే. దీని ఫలితం రాత్రికి తగినంత నిద్ర ఉండదు. పిల్లల నుండి వృద్ధుల వరకు దాదాపు ప్రతి ఒక్కరిలో ఈ సమస్య కనిపిస్తుంది. ప్రపంచ జనాభాలో 45 శాతం మంది నిద్ర లేమితో బాధపడుతున్నారు. నిద్రలేమికి కారణం మన దైనందిన జీవితం. సాంకేతిక పరిజ్ఞాన పురోగతి మనకు మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుంది. ఇది మన సమయాన్ని మొత్తం అయస్కాంతంలా లాగేస్తున్నది. నిద్ర లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. స్థూలకాయం, దృష్టి లోపం, రోగనిరోధక శక్తి కోల్పోవడం, గుండె జబ్బులు, మధుమేహం వంటి తీవ్రమైన అనారోగ్యాలకు దారితీస్తుంది. కాబట్టి రాత్రి పడుకునే ముందు కొన్ని విషయాలు గుర్తుంచుకోండి.

: నిపుణులు, పరిశోధనల సూచన ప్రకారం చిన్న పిల్లలకు 8–9 గంటల నిద్ర అవసరం. పెద్దలకు రాత్రి 7–8 గంటల నిద్ర అవసరం. అప్పుడే మెదడు చురుకుగా పనిచేస్తుంది. శరీరం కూడా మంచి ఆరోగ్యంతో ఉంటుంది. రాత్రి పడుకునే ముందు కాఫీ తాగే అలవాటు మీకు ఉందా..? అలా అయితే దాన్ని వెంటనే మానేయండి. అది తాగిన తర్వాత శరీరంలో ఆరు గంటల దాకా దాని ప్రభావం ఉంటుంది. కాబట్టి ఎటువంటి కెఫిన్ పానీయాలు తాగవద్దు. మధ్యాహ్నం ఐదు తర్వాత తీసుకోకపోవడమే మంచిది. దానికి బదులు కొద్దిగా గ్రీన్ టీ తీసుకోవచ్చు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానం రాత్రి నిద్రను నిరోధించింది. ఒంటరితనం నుండి బయటపడటానికి చాలా మంది తమ స్మార్ట్‌ఫోన్‌ను బెస్ట్ ఫ్రెండ్‌గా చేసుకున్నారు. నిద్రపోయే ముందు చాలామంది తమ మొబైల్ ఫోన్‌ను గంటల తరబడి చూస్తున్నారు. ఇది అనేక అనర్థాలకు దారి తీస్తుంది. మొబైల్ స్క్రీన్ ప్రకాశవంతమైన కాంతి మీ కండ్లను కూడా దెబ్బతీస్తుంది. కాబట్టి మీరు పడుకునే ముందు కనీసం ఒక గంట ఫోన్‌ను మీ నుండి దూరంగా ఉంచడం అలవాటు చేసుకుంటే



మంచిది. రోజూ వ్యాయామం చేయడం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే, మీరు నిద్రపోయే ముందు ఎక్కువసేపు యోగా వ్యాయామాలు చేస్తే, నిద్రకు భంగం కలుగుతుంది. దీర్ఘకాలిక యోగా వ్యాయామాలు శరీర ఉష్ణోగ్రత, హృదయనాళ పనితీరును పెంచుతాయి. చాలా మందికి రాత్రి భోజనం తర్వాత వ్యాయామం చేసే అలవాటు ఉంటుంది. ఈ సందర్భంలో మీరు వ్యాయామానికి ప్రత్యామ్నాయంగా పాటలు వినడం లేదా తేలికపాటి వ్యాయామం చేయవచ్చు. రాత్రి తినకుండా నిద్రపోవడం అంత మంచిది కాదు.. కానీ ఎక్కువ ఆహారం తినడం మంచిది కాదు. పరిమితంగా తినడం ఉత్తమం. పడుకునే ముందు ఎక్కువ తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. అటువంటి వారిలో చక్కెర స్థాయి అసమతుల్యమవుతుంది.

# అతిగా కారం తింటే.. ఏమవుతుందో తెలుసా!

వంటకాలకు విదేశీయుల వంటకాల ప్రధాన తేడా.. కారం. మన వంటకాల్లో మనం కారం కాస్త ఎక్కువగానే తింటుంటాం. అయితే.. అందరికీ కారం ఎక్కువగా తీసుకునే అలవాటు ఉండదు. అయితే.. కారం వల్ల ఎన్ని లాభాలో తెలిస్తే వంటల్లో ఇంకొంచెం కారం వాడే అవకాశం ఉంది. మిరపకాయలు తినడం వల్ల కొన్ని వ్యాధులు దూరం అవుతాయట. పరిశోధకుల ప్రకారం



కారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంపరంగా ఎన్నో లాభాలు కలుగుతాయి. పండు మిరపకాయను తమ ఆహారంలో భాగం చేసుకుంటే దీర్ఘాయుష్షు కలుగుతుందట.

వారికి అనారోగ్యం కలిగే అవకాశం తక్కువట. కారం తక్కువగా తీసుకునే వాళ్లకు రోగాల నుంచి తప్పించుకోవడం కాస్త కష్టం అంట. మిరపకాయలో ఉండే క్యాప్సైసిన్, డీహైడ్రోక్యాప్సైసిన్ వల్ల రక్తంలో చక్కర శాతం, గ్లూకోజ్ శాతం అదుపులో ఉంటుంది. శరీరంలో ఇన్స్యులిన్ లెవల్స్ అదుపులో ఉంటాయి. దీని వల్ల ధమనుల్లో ఉన్న అధిక కొవ్వు తొలుగుతుంది.

# నాజూగ్గా కనిపించాలంటే...



లావుగా ఉండేవాళ్లు దుస్తులతో నాజూగ్గా, ఫ్యాషన్‌గా కనిపించడానికి తపన పడుతుంటారు. అలా కనిపించాలనుకునే వారికి కొన్ని టిప్స్. లావుగా ఉండేవాళ్లు ముదురు రంగులు వేసుకుంటే సన్నగా, ఫిట్‌గా కనిపిస్తారు. అందుకే తెలుపు, గులాబిరంగు, క్రీం లాంటి లేతరంగు షేడ్స్ జోలికి పోకుండా నీలం, ఎరుపు, నలుపు, ఆకుపచ్చ లాంటి ముదురురంగు దుస్తులు ధరిస్తే బాగుంటారు. యాక్ససరీస్ విషయంలో కూడా వీళ్లు శ్రద్ధ తీసుకోవాలి. సరైన యాక్ససరీస్ వాడాలి. ఉదాహరణకు సరైన షేడ్స్‌లో ఉండే షూస్ వేసుకుంటే మీ పొట్టను ఎవ్వరూ పట్టించుకోరు. శరీరంలోని కొవ్వు కనిపించకుండా ప్రింట్స్ డామినేట్ చేస్తాయి. ఫ్లోరల్ ప్రింట్స్, చెక్స్ ఉన్న దుస్తులు ధరిస్తే చూడడానికి అందంగా, పొందిగ్గా కనిపిస్తారు. బ్లేజర్, జాకెట్, వెయిస్ట్ కోస్ట్ వేసుకుంటే ట్రెండీగా, కూల్‌గా కనిపిస్తారు. పొడుగు గీతలున్న టీషర్టులు, ట్రోజర్స్ వంటి వాటిని వేసుకుంటే మీరు ఉన్న పొడుగు కన్నా ఇంకా ఎక్కువ పొడుగ్గా, సరైన ఫిట్‌నెసతో ఫ్యాషన్‌గా కనపడతారు.

# మెడను కాస్త పట్టించుకోండి

మెడపైన ఉన్న చర్మంను చూసి కొందరు ఇట్టే వయసును పట్టేస్తారు. చలికాలం మాయి శ్చురైజర్లు, ఎండకాలంలో సన్ స్క్రీన్లు.. ఇవన్నీ మనం రాసేది ముఖానికి, చేతులకు, కాళ్లకు. కానీ మనలో చాలామంది మెడ భాగాన్ని పట్టించుకోరు. దీంతో మెడ భాగంలో ఉన్న చర్మం త్వరగా ముదిరిపోయినట్టు కనిపించటం, సాగటం, ముడతలు పడటం వంటివాటికి లోనవుతుంది.

దీంతో మన అందం కూడా తగ్గుతుంది. మెడపై ఉన్న చర్మం అత్యంత సున్నితంగా ఉంటుంది. చాలామంది మెడపైన ఉన్న చర్మాన్ని అస్సలు పట్టించుకోరు. ముఖ్యంగా మెడపైన ఉన్న చర్మం చాలా సున్నితంగా ఉంటుందనే విషయాన్ని కూడా మనలో చాలామంది గుర్తించరు. మనకు వయసు మీదపడుతున్న విషయాన్ని గుర్తు చేసేది, కొట్టొచ్చినట్టు చూపేది ఇక్కడ ఉన్న చర్మమే. మెడపైన చర్మం ఆరోగ్యాన్ని కాపాడేందుకు చక్కని వ్యాయామాలు ఉన్నాయి. లాక్ డౌన్ టైంలో చాలామంది తమ చర్మాన్ని సంరక్షించుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపారు.ఫోన్ తగ్గించండి: మీ స్క్రీన్ టైం బాగా పెరిగేకొద్దీ తల వంచి పదేపదే గంటల తరబడి చూస్తుంటారు. దీంతో మెడకింద భాగంపైన ఉన్న చర్మంపై ముడతలు ఎక్కువగా వస్తాయి. నెక్ టోనింగ్ కోసం ప్రత్యేకమైన వ్యాయామాలు చేయండి.



ముఖ్యంగా ఫోన్ చూసేటప్పుడు తల వంచకుండా ఉండేందుకు ప్రయత్నించండి. ఫోన్ వాడకాన్ని బాగా తగ్గించటం మంచిది. ఫోన్‌ను చూసినప్పుడల్లా మీ ఐ లెవెల్‌కు తగ్గట్టుగా ఎత్తిపట్టుకుని చూడటం మంచిది. దీంతో మెడ సాగి, కొత్తగా ముడతలు పడకుండా ఉంటుంది. మాయిశ్చురైజ్ చేయండి: ముఖానికి మాయిశ్చురైజర్ రాసినట్టు, చేతులకు బాడీ లోషన్ రాసినట్టు.. మీ మెడపై కూడా మాయిశ్చురైజర్లు రాయాల్సిందే. ఇలా చేస్తే మెడపై నెక్ లైన్స్ కనిపించవు. మెడపై రాసేందుకు ప్రత్యేక క్రీములు కూడా అందుబాటులోకి వచ్చాయి. దీంతో మరింత ఎక్కువ మార్పు మీ మెడపైన ఉన్న చర్మంపై కనిపిస్తుంది. మీ ముఖంలానే మెడపై చర్మం కూడా నిగారిస్తుంది. మెడపై ఎండ పడకుండా: మెడభాగం ఎండలో ఎక్కువ ఎక్స్ పోజ్ కాకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండ ఎక్కువ లేకపోయినా ఈ జాగ్రత్త తీసుకోవటం తప్పనిసరి. సీజన్ ఏదైనా మీ మెడపై తీసుకోవాల్సిన శ్రద్ధను మరవద్దు. సూర్య కిరణాల్లోని అల్ట్రావైలెట్ రేస్ మీ మెడపైన ఉన్న సున్నితమైన చర్మాన్ని బాగా డ్యామేజ్ చేసి, త్వరగా వృద్ధాప్య జాడలు మీదపడేలా చేస్తుంది. కాబట్టి ఇలా జరక్కుండా ఉండేలా నిరంతరం కేర్ తీసుకోండి. ముడతలు త్వరగా రాకుండా ఉండేలా అల్ట్రా వైలెట్ రేస్ మీ మెడపై పడకుండా సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్లతో జాగ్రత్తపడండి. పడుకునేముందు: పడుకునే ముందు మీరు కాళ్లు, చేతులు, ముఖం కడుక్కున్నట్టుగానే మీ మెడ భాగాన్ని శుభ్రం చేసుకోండి. రాత్రి పడుకోబోయే ముందు స్నానం చేయనివారు ఇలా మెడభాగాన్ని కూడా రోజూ క్లీన్ చేసుకోవటాన్ని రొటీన్‌గా పెట్టుకోండి. మెడపైన ఉన్న సూక్ష్మ క్రిములు, మురికి చర్మాన్ని మరింత డ్యామేజ్ చేసి, ముడతలు వచ్చేలా చేస్తుంది. కాబట్టి మెడభాగాన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సిందే.

# పిల్లలు పేచీ పెడుతుంటే..?

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అన్నిరకాల పోషకాలు ఉండే సమతులాహారం అవసరం. ఎదుగుతున్న క్రమంలో వారికి ఎక్కువ శక్తినిచ్చే ఆహారం ఇవ్వాలి. వివిధ రకాల కూరగాయల నుంచి పిల్లలకు విటమిన్లు, ఖనిజాలు, ఇతర సూక్ష్మ పోషకాలు అందుతాయి. సాధారణంగా కూరగాయల్లో ఫైబర్ ఎక్కువగా, కెలోరీలు తక్కువగా ఉంటాయి. వీటితో పిల్లలకు శక్తి అందటంతో పాటు కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది. వివిధ రకాల ఆకుకూరలు, దుంపలు, కూరగాయల ద్వారా పిల్లలకు అవసరమైన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అందుతాయి. ఇవన్నీ వారి పెరుగుదలకు సహాయపడతాయి. తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ఇన్ని ఉపయోగాలు ఉండే కూరగాయలను పిల్లలు ఇష్టపడేలా చేయాలి. ఇందుకు తల్లిదండ్రులు కొన్ని పద్ధతులు పాటించాలి. సాధారణంగా పిల్లలు కొత్త రుచులను ఎక్కువగా ఇష్టపడతారు. రోజూ ఒకేరకమైన రుచి ఉండే పదార్థాలను వారు దగ్గరకు రానివ్వరు. అందువల్ల అన్నం, రోటీలతో పాటు క్యారెట్లు, ఉల్లిగడ్డలు, పాలకూర, దోసకాయ, టమాటాలు వంటివన్నీ పిల్లలకు ప్లేట్‌లో పెట్టి ఇవ్వాలి. వాటిపై కొంచెం నిమ్మరసం, ఉప్పు కలిపి సలాడ్‌లా చేసి ఇస్తే తినేందుకు ఆసక్తి చూపుతారు. వీటిని ఇష్టపడని వారికి ఇంట్లోనే బర్గర్లు వంటివి తయారు చేసి, వాటిల్లో ఆకుకూరలు పెట్టి ఇవ్వాలి. సాదాగా ఉడికించిన కూరగాయలకు బదులుగా ఇతర పదార్థాలతో వాటిని కలిపి ఇవ్వాలి.

కూరగాయల్లో ఉండే పోషకాల గురించి పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. వివిధ రకాల కూరలు, దుంపలు, ఆకుకూరల వల్ల ఎలాంటి ప్రయోజనం కలుగుతుందో వివరించాలి. సాధారణంగా పిల్లలు అన్ని విషయాల్లోనూ తమ ఇంట్లో ఉండే పెద్దవాళ్లను ఫాలో అవుతారు. వారినుంచే మంచి చెడు తెలుసుకుంటారు. అందువల్ల ముందు తల్లిదండ్రులు అన్ని



రకాల కూరగాయలు, ఆకుకూరలను ఆహారంలో తీసుకుంటూ, పిల్లలకు కూడా అలవాటు చేయాలి. ఆరోగ్యంగా ఉండేందుకు ఏవేవి ఎంత మొత్తంలో తినాలో చెబుతూ వారిని కూడా ప్రయత్నించమని ప్రోత్సహించాలి. శాకాహారంలో పిల్లలకు ఏవంటే ఇష్టమో అడిగి తెలుసుకొని, వాటినే ఎక్కువగా చేసివ్వాలి. దీంతోపాటు కూరగాయలు, ఆకుకూరలతో ఎలాంటి కొత్తరకం వంటకాలు చేయవచ్చో వారికి వివరించాలి. పిల్లలు సహజంగానే ఇలాంటి కొత్త విషయాలపై ఆసక్తి చూపుతారు. అందువల్ల వారి అభిప్రాయంతో, వారికి ఇష్టమైన పదార్థాలనే తినిపించాలి. కొత్త రెసిపీని చేసేటప్పుడు దాంట్లో వాడే మసాలాలు, సుగంధద్రవ్యాలు రుచికి ఎలా కారణమవుతాయో వివరించాలి. ఇవన్నీ కొత్త రకం వంటలపై వారికి ఆసక్తిని పెంచడంతోపాటు ఆకలిని కూడా ప్రేరేపిస్తాయి.

పిల్లలకు ఇచ్చే ఆహారంలో కూరగాయలు కొద్దిమొత్తంలోనైనా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంలో కూరగాయలతో చేసిన వంటకాలు క్రమం తప్పకుండా ఉండాలి. కానీ రోజూ ఒకేలా కాకుండా కొత్త రుచులను వారికి పరిచయం చేయాలి. దీనివల్ల వాటిని తినేందుకు పిల్లలు మానసికంగా సన్నద్ధమవుతారు. చిన్నపిల్లలు సహజంగానే బయట దొరికే కేకులు, చిప్స్, క్యాండీలు, ఇతర చిరుతిళ్లను ఇష్టపడతారు. వాటి వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి, కూరగాయల ప్రయోజనాల గురించి వారికి ఆ వయసులో పెద్దగా తెలియదు. అందువల్ల కోపంతో, బలవంతంగా వారి ఆహారపు అలవాట్లను మార్చే ప్రయత్నం చేయకుండా ఓపికతో వ్యవహరించాలి. వివిధ రకాల కూరగాయలు, బంగాళాదుంప, క్యారెట్ వంటి దుంపలు, ఆకుకూరలను క్రమంగా వారికి అలవాటు చేయాలి. పిల్లలు కూడా ఎదిగే క్రమంలో వాటి ఉపయోగాలను తెలుసుకుంటూ వాటిపై ఇష్టం పెంచుకుంటారు.

# పోనంగ్‌కు సెల్యూట్!

పోనంగ్ డోమింగ్ భారతసైన్యంలో ఒక ఆశారేఖ. ఇటీవల సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాకి ఎదిగిన ఆమె ఆ హోదాను సాధించిన అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు.భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా పొందిన పోనంగ్ డోమింగ్ అరుణాచల్ ప్రదేశ్‌కి చెందిన వారు. ఆ రాష్ట్రంలో ఈ హోదాను పొందిన తొలి మహిళ పోనంగ్. ఆమె సాధించిన ఈ అపూర్వ విజయంపై పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. ‘పోనంగ్ చరిత్ర సృష్టించింది. ఇది మనందరం గర్వించదగ్గ క్షణాలు’ అంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పేమా ఖాండు సైతం ట్వీట్ చేసి తన ఆనందాన్ని వ్యక్తంచేయడం విశేషం. సైన్యంలో మహిళలను ఆఫీసర్ ర్యాంకుల్లో తీసుకుంటున్నారు. గత ఏడాది దీనిపై ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటన కూడా చేసింది. భారత సైన్యంలో మహిళా ఆఫీసర్లు 3.80 శాతం ఉంటే, నౌకాదళంలో మహిళా అధికారులు ఆరు శాతం ఉన్నారు. ఇక వైమానిక దళంలో వీరు 13.9 శాతం ఉన్నారు.

పోనంగ్ కూడా సైన్యంలో తొలుత మహిళా అధికారిగానే బాధ్యతలు నిర్వహించారు. మహిళలు ఈ రంగంలో ఆఫీసర్ల హోదాకే పరిమితమైన సమయంలో పోనంగ్ డోమింగ్ భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంకుని పొందడం ఎంతోమంది స్త్రీలకు స్ఫూర్తినిస్తుంది. తన పదోన్నతిపై పోనంగ్ ఆనందానికి హద్దులు లేవు. తనను వరించిన ఈ హోదాపై పోనంగ్ మనసారా తన సంతృప్తిని వ్యక్తంచేశారు. ఈ పదోన్నతితో దేశం పట్ల తన బరువు బాధ్యతలు మరింత పెరిగాయని పోనంగ్ అంటారు. జాతి పట్ల మరింత నిబద్ధతతో విధులు నిర్వహించాల్సి ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తనను ప్రశంసించడం పట్ల పోనంగ్ ఆనందం వ్యక్తంచేస్తూ ‘సిఎం మాటలు నన్ను దేశ సేవ



విషయంలో మరింత కష్టపడి పనిచేయాలనే ప్రేరణను కలిగించాయి’ అని స్పందించారు.

సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా పొందిన పోనంగ్ నిజంగానే స్వయంసాధి కారతను సాధించారు. ఎంతో ధైర్యసాహసాలుగల మహిళగా తనను తాను నిరూపించుకున్నారు. పసిఘాట్‌లోని డేయింగ్ ఎర్రింగ్ సెకండరీ ప్రభుత్వ పాఠ శాలలో పోనంగ్ చదివారు. పన్నెండవ తరగతిని ఐజిజె ప్రభుత్వ హయ్యర్ సెకండరీలో పూర్తిచేశారు.

2005లో మహారాష్ట్రలోని వాల్‌చాంద్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజ నీరింగ్‌ని పూర్తిచేశారు. ఇంజనీరింగ్ పూర్తయిన తర్వాత కోల్‌కతాలోని ఎల్ అండ్ టి కంపెనీలో రెండు సంవత్సరాలు పనిచేశారు. ఆ సమయంలోనే అలహాబాద్ సర్వీస్ సెలక్షన్ బోర్డు పరీక్షలకు పోనంగ్ ప్రిపేర్ అయ్యారు. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ ఎగ్జామినేషన్‌కి సిద్ధమయ్యారు. ఆ పరీక్షల్లో విజయం సాధించారు. 2008లో భారత సైన్యంలోకి పోనంగ్ ప్రవేశించారు. సర్వీస్ సెలక్షన్ బోర్డు అసెస్‌మెంట్ తర్వాత ఆమెను చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీకి పంపారు. అక్కడ ఆమె శిక్షణ పొందారు. ఆ తర్వాత భారతసైన్యంలో లెఫ్టినెంట్‌గా పోనంగ్‌ని నియమించారు. తన పనితనంతో కేవలం నాలుగున్నరేళ్లల్లోనే పోనంగ్ మేజర్ ర్యాంకుకు చేరారు. సర్వీసులోకి వచ్చి ఐదు సంవత్సరాలు కూడా ముగియకుండానే పోనంగ్ 2014 ఏప్రిల్‌లో డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఐక్యరాజ్యసమితి శాంతిరక్షక దళంతో పనిచేశారు. కాంగోలో ఆరు నెలల పాటు విధులు నిర్వహించారు. ‘ఇది నా కెరీర్‌లో ఎంతో విలువైన సమయం’ అంటారామె. అక్కడ విధులు నిర్వహించే క్రమంలో ఎన్నో విషయాలను కళ్లారా చూశాను.... తెలుసుకున్నాన’ని ఆమె అంటారు. ప్రస్తుతం ఆమె పుణేలో విధులు నిర్వహిస్తున్నారు. భారత సైన్యంలో 13 సంవత్సరాల పాటు వివిధ పదవుల్లో విధులు నిర్వహించిన ఆమె గత ఏడాది లెఫ్టినెంట్ కల్నల్ హోదాను పొందారు. లెఫ్టినెంట్ కల్నల్ హోదా పొందగలగడం తనకే కాదు తన తల్లిదండ్రులకు సైతం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆమె అంటారు. ‘నేను అందరు అమ్మాయిలకు చెప్పేదొక్కటే. మీకు నచ్చిన రంగం ఎంచుకోండి. అందులో ప్రవేశించి ఉన్నత స్థానాలను అధిరోహించడానికి నిర్విరామంగా శ్రమించండి. ఎవ్వరికీ మనం తీసిపోము’ అంటారు. ‘అంతేకాదు ఉన్నతమైన కలలు కనండి. కలలు కనడం ఎంత ముఖ్యమో ఆ కలలను సాకారం చేసుకోవడానికి ధైర్యంగా ముందుకు అడుగువేయడం కూడా అంతే ముఖ్యం’ అని పోనంగ్ అంటారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332